ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

శనివారం 16, నవంబర్ 2024 | 16 పేజీలు



# హర హర మహాదేవ





దీపాల వెలుగులతో మురిసిన గోదారమ్మ

కార్తీక దీపాలతో వెలుగులు విరజిమ్మిన క్షేత్రాలు

శివనామస్మరణలో మారుమోగిన వీధులు

పుట్టల వద్ద నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు

శోభయమానంగా గోదావరి నదీహారతి,జ్వాలాతోరణం

శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

8, 9వ పేజీలో...



2 లో..

## భద్రాద్రి రామయ్య సేవా భాగ్యం ఎవరికో..?

పాలకమండలి ప్రక్రియకు సీఎం గ్రీన్‌సిగ్నల్

ఆశావాహుల్లో చిగురించిన ఆశలు

పాలకమండలిలో చోటు దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు

నేతల ప్రసన్నం కోసం ముమ్మర ఏర్పాట్లు

భద్రాద్రి పాలకమండలి నియామకంలో కొనసాగుతున్న కసరత్తులు

భద్రాచలం, ప్రభాతవార్త :

తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో దక్షిణ అయోధ్యగా బాసిల్లుతున్న భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి పుణ్యక్షేత్రానికి ధర్మకర్తల మండలి ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటనతో ఆశావాహుల్లో ఆశలు చిగురించాయి. గత 12 యేండ్ల క్రితం భద్రాద్రి పుణ్యక్షేత్రానికి నిలిచిపోయిన ధర్మకర్తల మండలి (పాలకమండలి) ఎట్టకేలకు సీఎం ప్రకటనతో అందుకు సంబంధించిన దస్త్రాన్ని సిద్ధం చేసే కార్యక్రమానికి అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది. శుక్రవారం భద్రాద్రి పుణ్యక్షేత్రానికి సంబంధించిన అభివృద్ధి పనులతో పాలకవర్గం నియామకంపై రాష్ట్ర స్థాయిలో జరిగిన ఉన్నతాధికారుల సమక్షంలో ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకుని యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని

## మావోయిస్టుల కట్టడికి దిగ్భంధనం

కొండపల్లిలో కుర్నపల్లిలో బేస్ క్యాంపుల నిర్మాణం

చురుగ్గా సాగుతున్న పనులు

పెద్ద ఎత్తున బలగాల మోహరింపు

భద్రత నడుమ బేస్ క్యాంపుల నిర్మాణం

కొండపల్లిలో స్మారక స్థూపాల ధ్వంసం



చర్ల : ప్రభాతవార్త

16 లో..

## చెరువు హద్దులు చెప్పేదెవరు ?

అశ్వారావుపేట-ప్రభాతవార్త

నీటిపారుదల చెరువులకు ఆనుకుని ఉన్న ఏ పట్టాభూమికైనా..,ఇరిగేషన్ చట్టంలో అనేక నిబంధలను పొందుపరిచిన విషయం తెలిసిందే. చిన్నతరహా



16 లో..

బఫర్ జోన్ల నిర్ధారణకు ప్రమాణమేది

సర్వేలెన్ని జరిగినా మార్కింగులుండవా

ఇరిగేషన్ కి మళ్ళీ సర్వేలు తప్పవా

ఆ మాజీ ఆర్‌డిఓ తప్పులో కాలేశారా

## భద్రాద్రి రామయ్య సేవా భాగ్యం ఎవరికో ..?

**(మొదటి పేజీ తరువాయి..)**

దర్శించుకుని అనంతరం నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో దేవాలయాల పాలకమండలి సభ్యుల నియామకంపై తక్షణమే కసరత్తు ప్రారంభించాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో ఆశావాహులు భద్రాద్రి జిల్లాలోని ఎమ్మెల్యేలతో పాటు జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలను ప్రసన్నం చేసుకునేందుకు క్యూ కడుతున్నట్లు వినికిడి. గత 12 యేండ్లుగా ధర్మకర్తల మండలి లేకపోవడంతో అధికారుల గుప్పిట్లోనే భద్రాద్రి పుణ్యక్షేత్రం పాలన కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి కూడా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రం తరహాలో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి పుణ్యక్షేత్రం దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్నప్పటికి పాలకమండలి లేకపోవడంతో భక్తులకు ఆశించిన స్థాయిలో మెరుగైన సేవలను కల్పించడంలో విఫలమవుతున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలకవర్గానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో ఈ పుణ్యక్షేత్రం పాలకమండలిపై ఆశలు పెంచుకున్న ఆశావాహుల్లో నిరాశ నిస్పృహలకు లోనవుతున్న తరుణంలో ఇటీవల సీఎం ధర్మకర్తల మండలి నియామకంపై గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఎమ్మెల్యే స్థాయిలో టిక్కెట్లు ఆశించి భంగపడ్డ నేతలు పాలకమండలిలో చోటు దక్కించుకునేలా విశ్వప్రయత్నాలను చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఏర్పడబోయే పాలకమండలిలో ఉమ్మడి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి కీలక నేతలు చోటు దక్కించుకునేందుకు రాష్ట్ర క్యాబినెట్‌తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీస్సులు పొందేలా ఎవరి ప్రయత్నాలు వారు ముమ్మరం చేస్తున్నారు. ఈ నెల చివరిలోపు పాలకమండలి నియామకం ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలు ఉండడంతో పదేండ్ల తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతలు ధర్మకర్తల మండలిలో చోటు దక్కించుకోవడానికి అటు శ్రీభద్రాద్రి శ్రీసీతారామచంద్రుల ఆశీసులతో పాటు అపర రాజకీయ చాణక్యాన్ని ప్రదర్శిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# శెట్టి రంగారావు,పగడాల కిషోర్ ఆధ్వర్యంలో అన్నం సేవా ఫౌండేషన్ లో తుమ్మల జన్మదిన వేడుకలు



ఖమ్మం, నవంబర్ 15, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరావు జన్మదిన వేడుకలు జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు,పగడాల కిషోర్ ఆధ్వర్యంలో అన్నం సేవా ఫౌండేషన్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు సుమారు 300 మంది అనాధలకు పండ్లు రొట్టెలు పంపిణీ చేసి వారి మధ్య తుమ్మల గారి జన్మదిన వేడుకల కేక్ ని కట్ చేసి వారితోపాటు ఆనందం పంచుకున్నారు ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ తుమ్మల గారు సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని పేద ప్రజలకు ఇంకా మరింత సేవ చేయడానికి ఆ భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్ల ఆయుషు ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని అన్నారు మచ్చలేని మహానాయకుడు అభివృద్ధి తప్ప వేరే ధ్యాసలేని రాజకీయ దురదరుడు తుమ్మల నాగేశ్వరరావు గారు, తన 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని అనేక మంత్రి పదవులు అలంకరించి అట్టడుగు వర్గాలకు చేయుచున్నందించి తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా నే ఉన్నత స్థానం లో నిలబెట్టారు అటువంటి వ్యక్తి ఆధ్వర్యంలో పనిచేయటం చాలా ఆనందంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఆసిఫ్ షెట్టి రంగారావు నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ సముద్రాల శ్రీనివాసరావు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి తుపాకుల మధు మేకల అశోక్ నాంపల్లి శంకరయ్య నరసింహారావు శీలం గోపాల్ రెడ్డి అన్నం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం కార్పొరేషన్ లో బిజెపి అత్యధిక సభ్యత్వాలు

### ఖమ్మం అర్బన్ టౌన్ అధ్యక్షులు శ్రీనివాసరావును అభినందించిన రాష్ట్ర నాయకత్వం

ఖమ్మం అర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త

ఖమ్మం అర్బన్ టౌన్లో 4వేల సభ్యత్వాలు నమోదు చేయడంలో సహకరించిన ఖమ్మం అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావుకు,పోలింగ్ బూత్ అధ్యక్షులకు, నాయకులకు,కార్యకర్తలను బిజెపి రాష్ట్రం నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యవర్గ సమావేశం అసెంబ్లీ కన్వీనర్అల్లిక అంజయ్య, రాష్ట్ర నాయకురా లు దొడ్డ అరుణ, మంద సరస్వతి, మోహన్ నాయక్ మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో బిజెపి పై రోజురోజుకు ఆదరణ తిరుగుతుందని, వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో అంజన్న, నీలిమ, పల్లపు వెంకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్‌నే బురిడీ కొట్టించారు

క్రైమ్ ఖమ్మం, నవంబర్ 15, ప్రభాతవార్త

ఏకంగా జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయాన్ని ఎంచుకున్నారు. వారిద్దరూ పుష్పగుచ్ఛంతో వెళ్లారు. వారి ప్రవర్తనను పసిగట్టిన సిబ్బంది తీగలాగారు డొంక కదిలింది. ఖమ్మం నగరంలోని త్రీ టౌన్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. సాక్షాత్తు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తును బురిడీ కొట్టించాలనుకొని కటకటాల పాలలయ్యారు. విజయవాడకు చెందిన శ్రీపతి జగదీశ్వరరావు, పురాణం పద్మజ తాము మానవ హక్కుల కమిషన్ నుండి వచ్చామని ఖమ్మం కమిషనర్‌ను కలవడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో వీరు అనుసరించిన వ్యవహార శైలి పట్ల అనుమానం రావడంతో త్రీ టౌన్ పోలీసులకు అప్పగించి విచారణ చేపట్టారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో పదవి ఇస్తామని తన వద్ద గత సెప్టెంబర్ నెలలో నగదు తీసుకొని మోసగించారని ఖమ్మం ఖానాపురం నివాసి సురేష్ ఫిర్యాదు నేపథ్యంలో కూపీ లాగారు విచారణ చేపట్టిన పోలీసులు గతంలోనే జగదీశ్వరావు పద్మజ వారిపై వచ్చిన ఆరోపణలు గుర్తించారు ఎట్టకేలకు త్రీ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దోమల రమేష్ కేసు నమోదు చేశారు.

## కేంద్ర బాల సాహిత్య కవి సమ్మేళనానికి సునంద హాజరు

### ఖమ్మం జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం ఖమ్మం

కల్చరల్ నవంబర్ 15: ప్రభాతవార్త

కేంద్ర బాల సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఉత్తర ప్రదేశ్ లోని లక్నోలో నిర్వహించిన బాల సాహిత్య కవి సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ఇరు తెలుగు రాష్ట్రాల తరుపున ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ బాల సాహితీ వేత్త, ఉపాధ్యాయురాలు వురిమళ్ల సునంద ఒక్కరే హాజరు అయ్యారు. ఈ సందర్భంగా సునంద హిందీ, ఇంగ్లీష్, తెలుగులో గానం చేసిన బాల గేయాలు సాహితీ వేత్తల నుండి ప్రశంసలు అందుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని బాల సాహిత్య అకాడమీ అధ్యక్షులు మాధవ్ కౌశిక్, ఉపాధ్యక్షులు కుముద్ శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లతా హిరాని (గుజరాతీ), సురేంద్ర విక్రమ్ (హిందీ), కోసినామ్ మంగోల్ (మణిపురి), షోహబ్ నిజాం (ఉర్దూ) పాల్గొన్నారు.



## సాంస్కృతిక వారసత్వం పరిరక్షించే దిశగా చర్యలు

### జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి

ఖమ్మం,నవంబర్ 15, ప్రభాతవార్త

గిరిజన సాంస్కృతిక వారసత్వం, జాతీయ గౌరవాన్ని పరిరక్షించి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం ధర్తి ఆలా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు గిరిజన గౌరవ దినోత్సవ సమారోహము సందర్భంగా స్థానిక గిరిజన భవన్ లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పాల్గొని, ధర్తీ ఆలా భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ, గిరిజన సాంస్క ృతిక వారసత్వం, జాతీయ గౌరవాన్ని పరిరక్షించి , దేశ చరిత్ర సంస్క ృతి లో గిరిజన సమాజాల సహకారాన్ని స్మరించుకునేందుకు భారత దేశ ప్రభుత్వం నవంబర్ 15వ తేదీన జన జాతీయ గౌరవ దివాస్ గా నిర్వహిస్తుందని, ధర్తీ ఆలా భగవాన్ బిర్సా ముండా జయంతి నాడు ఈ వేడుకలు జరుగుతాయని తెలిపారు. ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 19వ శతాబ్దానికి చెందిన ప్రముఖ ఆదివాసి ప్రజా నాయకుడు, ఈయన నేతృత్వంలో ఉల్గులాన్ ఒక గొప్ప ఉద్యమం నడిచిందని అన్నారు. 1875 నవంబర్ 15న జార్ఖండ్ రాష్టం రాంచీలో ఉలీహతు గ్రామంలో జన్మించారని తెలిపారు. బ్రిటిష్ పాలకుల అరాచకం వల్ల తన సమాజం ఎదుర్కొంటున్న దుస్థితి గురించి ఆలోచించి పోరాటం చేశారని అన్నారు. ప్రస్తుత సంవత్సరం 4వ జన జాతీయ గౌరవ దివస్ వేడుకలు నిర్వహించుకుంటున్నామని, మన తెలంగాణ రాష్టంలో గిరిజన సంక్షేమం గురించి ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. బడ్జెట్లో ఎస్టీల ప్రత్యేక అభివృద్ధి నిధి కింద 17 వేల 56 కోట్లను ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దరి అభ జాతీయ గ్రామీణ ఉత్కర్ష యోజ న క్రింద గిరిజన జనాభా అధికంగా ఉండే గ్రామాల్లో ఆరోగ్యం, విద్య జీవనోపాధి వంటి కీలక రంగాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు.వేడుకల్లో చేపట్టిన గిరిజన సాంస్క ృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమ అధికారులు జహీరుద్దీన్, సత్యవతి, గిరిజన సంఘం అధ్యక్షులు భూక్యా వీరభద్రం, సంత్ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బి. కిషన్ నాయక్, ఏసీఎంఓ రాములు, జిసిసి మేనేజర్, గిరిజన సంఘాల నాయకులు మంగ్య నాయక్, బి. శోభన్ నాయక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సేవలోనే ఆత్మ సంతృప్తి

### యన్.యస్.యస్ కార్యక్రమంలో వక్తల ఉద్ఘాటన.. పాల్గొన్న డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు, అట్లూరి.వెంకటరమణ, డాక్టర్ బి.గోపాల్

ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 15, ప్రభాతవార్త:



ప్రియదర్శిని సాంకేతిక మహిళల కళాశాల విద్యార్థినులు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భవ్యశ్రీ ఓల్డేజ్ హోమ్ ఖమ్మం లో వున్న వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశానికి విద్యార్థులే కీలకమని వారు సమాజంలో సామాజిక మార్పు మరియు అభివృద్ధిని ప్రోత్సహించాలనేదే లక్ష్యంగా పెట్టుకోవాలని, సామాజిక సేవ ద్వారా సమాజానికి మేలు చేసే మార్గాలను ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ భవ్య శ్రీ వృద్ధాశ్రమంలో మొత్తం 50 మంది వృద్ధులకు పండ్లను పంపిణీ చేయడం జరిగిందని, ఇటువంటి సామాజిక సేవల ద్వారా విద్యార్థినులు నిధుల సేకరణ, నెట్‌వర్కింగ్, కమ్యూనికేషన్, తదనుగుణంగా మల్టీ టాస్క్ వంటి కొత్త నైపుణ్యాలను నేర్చుకునేలా చేస్తాయని, ప్రతి విద్యార్థిని సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలిపారు.కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ సామాజిక సేవల ద్వారా విద్యార్థులకు మరింత ఆత్మవిశ్వాసం పెరుగుతుందని , సామాజిక నైపుణ్యాలను పెంపొందించడానికి సహాయపడుతుందని, కమ్యూనిటీలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకోవడంలో మరియు సమాజ అవగాహనను పెంపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

# లారీతో ఢీ కొట్టిచంపిన వ్యక్తి అరెస్ట్

మధిర నవంబర్ 16 ప్రభాతవార్త

వాగ్వాదానికి దిగిన ద్విచక్ర వాహనదారున్ని లారీతో ఢీ కొట్టి చంపిన లారీ డ్రైవర్ను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు మధిర సీఐడీ డి.మధు వెల్లడించారు. శుక్రవారం కేసుకు సంబంధించి వివరాలను ఆయన రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి తో కలిసి వెల్లడించారు. ఈ నెల 12న సాయంత్రం నాగపూర్ నుండి మధిర మీదుగా విజయవాడకు వెళుతున్న లారీ వైరా సమీపంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న కొలికపోగు సోమయ్య (32) వాహనాన్ని ఓవర్టేక్ చేస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం లారీకి తగిలినట్లు డ్రైవర్ గుర్తించాడు. అయినప్పటికీ లోడుతో ఉన్న లారీని ముందుకు తీసుకుపోతున్న క్రమంలో ద్విచక్ర వాహనదారుడు పాలడుగు క్రాస్ రోడ్ సమీపంలో లారీని ఆపి వాగ్వాదానికి దిగడం, అక్కడనుండి వెంబడించుకుంటూ సిరిపురం ప్రాంతంలో లారీని ఆపేందుకు ప్రయత్నించడం, తిరిగి కృష్ణపురం గ్రామ స్టేజి వద్దకు వచ్చి తన ద్విచక్ర వాహనాన్ని పక్కకు నిలిపి లారీ కి ఎదురుగా నిలబడి ఆపడంతో కిందకు దిగిన డ్రైవరు రామిశెట్టి దుర్గారావు, క్లీనర్ పింగళి మల్లారెడ్డి కిందకు దిగి సోమయ్యతో ఎందుకు లారీని అడ్డుకుని ఆపుతున్నావని ప్రశ్నిస్తున్న క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో లారీ క్లీనర్ తో తోపులాట జరిగింది. ఈ క్రమంలో రోడ్డుపై ప్రయాణిస్తున్న ఇద్దరు బ్యాంకు ఉద్యోగులు వారి వద్దకు వచ్చి వాళ్లకు సర్ది చెప్పుటకు ప్రయత్నించి వారు కొద్ది దూరం వెళ్ళిపోయినారన్నారు. అప్పుడు సోమయ్య తో లారీ డ్రైవర్ చాలా దూరం వెళ్ళాలి మాతో గొడవ పడొద్దు వెళ్లిపోమని చెప్పిన వినలేదు తర్వాత లారీ డ్రైవర్ లారీ ఎక్కి స్టార్ట్ చేసినా కూడా సోమయ్య లారీ ముందు నుంచి కదల్లేదు ఎంత చెప్పినా వినడం లేదని లారీ క్లీనర్ తొక్కింకుకొని పోనీ అనగా డ్రైవరు లారీని అతని పైనుంచి ఎక్కించగా తల పగిలి శరీరం చిద్రం కావటం వలన లారీ డ్రైవర్ మరియు క్లీనర్ అతను చనిపోయి నాడు అనుకొని అక్కడి నుండి వెళ్ళిపోయినట్లు సీఐ తెలిపారు. లారీ ని దెందుకూరు గ్రామం దాటిన తర్వాత మూలమలుపు వద్ద యల్లమ్మ గుడి పక్కన గల దారిలో లారీని పెట్టి అక్కడి నుండి పారిపోయినారు. జరిగిన ప్రమాదానికి



సంబంధించి లోతైన దర్యాప్తు నిర్వహించి ఇది రోడ్డు ప్రమాదం కాదని హత్యగా నిర్ధారించి ఆమేరకు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టినట్లు సిఐ తెలిపారు. పూర్తి సమాచారం మేరకు శుక్రవారం ఉదయం సమయంలో లారీని తీసుకువెళదామని నందిగామ నుండి నేరస్తులు లారీ వద్దకు రాగా లారీ డ్రైవర్, లారీ క్లీనర్ని అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. నిందితులను కోర్టు ఎదుట హాజరుపరచగా రిమాండ్ కు తరలించినట్లు ఆయన వెల్లడించారు. ప్రమాద సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి, కావాలనే ప్రమాదాన్ని చేసినట్లు గుర్తించి నిందితులను అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై లక్ష్మీ భార్గవిని కానిస్టేబుల్లను సిఐ అభినందించారు.

## నేరాలు-దారుణాలు

### పలు ఆలయాల్లో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు





టేకులపల్లి, ప్రభాతవార్త:

టేకులపల్లి మండలంలోని పలు ఆలయాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామీ దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సందడి నెలకొంది. శివలింగానికి ప్రత్యేకంగా రుద్రభిషేకాలను నిర్వహించారు. తెల్లవారుజమున నుంచే భక్తుల కార్తీకదీపాలను వెలిగించి ప్రత్యేక పూజలను చేశారు. అనతంర సత్యనారయణ స్వామి వ్రత మహోత్సవం సాముహికంగా నిర్వహించి, సాయంత్రం కార్తీక దీపోత్స వాలు కార్యక్రమాని నిర్వహించారు. టేకులపల్లి మండలంలోని గోల్యాతండా పంచాయతీలోని రామాలయం, సంపత్నగర్,బోడు, బొమ్మనపల్లి, పలు దేవాలయాల్లో భుక్తలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామీ ఆలయంలో మంతోజు పవన్కుమార్, నవీన్, రామాలయంలో అజయ్ సాయి, చక్రిలు వేద మంత్రలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

## వోత్తులను వెలిగిస్తూ కిటకిటలాడిన శైవక్షేత్రాలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

కార్తీక పౌర్ణమి పర్వదినంను పురుస్కరించుకుని పట్టణంలోని శైవక్షేత్రాలు



భక్తులతో కిటికిటలాడాయి. శుక్రవారం







తెల్లవారుజామునుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని కార్తీక దీపాలను వెలిగించారు. ఆలయాలలో శివుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలను నిర్వహించారు. పట్టణంలోని హరిహరక్షేత్రం ఆలయంతో పాటుగా, పాతశివాలయం, మార్కెట్ శివాలయం, విజయవిఘ్నేశ్వర ఆలయాలతో పాటుగా అన్ని ఆలయాలలో భక్తులు పూజల్లో పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని అయ్యప్పస్వామి మాలధారణలు సైతం కొనసాగాయి. కార్తీక మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులు ప్రత్యేక ఉపవాసాలు, పూజలను నిర్వహిస్తూ తమ కష్టాలను తొలగించాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు. సాయంత్రం సమయంలో కార్తీక దీపాల వెలుగులో ఆలయాలు వెలుగులతో విరజిమ్మాయి.

## గడ్డి నాశనం చేశాడంటూ మైనర్ బాలుడిపై దంపతుల దాడి



పెనుబల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

గడ్డి నాశనం చేశాడంటూ మైనర్ బాలుడిపై దంపతుల దాడి చేసిన సంఘటన శుక్రవారం పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. బాధితుడి తల్లిదండ్రులు, బాబాయ్ పేర్ల మహష్ తెలిపిన వివరాల ప్రకారం... శుక్రవారం పండుగ సెలవు కావడంతో మండల పరిధిలోని వియం. బంజర్లో సుమారు 12 సంవత్సరాల వయసు కలిగిన కొంత మంది బాలురు ఖాళీగా ఉన్న గడ్డి మైదానంలో కబడ్డీ ఆడుకుంటున్నారని, అదే సమయంలో ఆ స్థలానికి సంబంధించిన భార్యా భర్తలు అక్కడికి వచ్చి గేదెలు తినే గడ్డిని నాశనం చేస్తున్నారని ఆడుకుంటున్న పిల్లలను ముళ్ళ కర్రతో కొట్టడానికి ప్రయత్నించగా కొంత మంది పిల్లలు పారిపోయారని, అదే సమయంలో అక్కడ దొరికిన జాషువా అనే బాలుడిని పట్టుకుని నువ్వు మా పొలంలో ఉన్న గడ్డిని నాశనం చేస్తావా అంటూ కులం పేరుతో దూషించి తీవ్రంగా కొట్టి గాయపరిచారని తెలిపారు. గాయాల పాలైన బాలుడిని పెనుబల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించామని తెలిపారు. బాలుడిపై అమానుషంగా దాడి చేసిన వ్యక్తులపై వియం. బంజర్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు మహేష్ తెలిపారు.

## బిర్సా స్ఫూర్తితో గిరిజనాభివృద్ధికై పోరాడుదాం

దమ్మపేట, నవంబర్ 15ప్రభాతవార్త:

ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా స్పూర్తితో గిరిజనాభివృద్ధికై పోరాడుదామని మాస్లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము పిలుపునిచ్చారు. ఆంగ్లేయుల పాలనలో ఆదివాసీలకు జరిగిన అన్యాయాలపై చైతన్యం రగిల్చి పోరాటానికి నాయకత్వం వహించి ఆ క్రమంలోనే అశువులు బాసారని అన్నారు. ఈ నాటి జార్కండ్ ప్రాంతం వేదికగా పోరాటంచేసిన ఆయన స్పూర్తి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకమైందన్నారు. ఆ మహనీయుని చిత్రపటాన్ని పార్లమెంట్లో ఉంచి దేశం గౌరవించిందని అన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక రక్షణలు, హక్కులు అన్వయిస్తూనే వారి జీవనం మెరుగుపర్చే చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. అప్పుడే ఆదివాసీ ఆత్మగౌరవం, అభివృద్ధి తద్వారా దేశ ప్రగతి సాధ్యమౌతుందని ఆ దిశగా ప్రభుత్వాలు ముందుండి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

తల్లాడ, నవంబర్ 15, ప్రభాతవార్త

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను తల్లాడలో పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మంత్రి తుమ్మలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయల రాము, కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, దిరిశాల నరసింహారావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, కెవి, దగ్గుల రఘుపతిరెడ్డి, కొమ్మినేని ప్రభాకరరావు, దీవెల కృష్ణయ్య, ఎర్రి నరసింహారావు, శీలం కోటారెడ్డి, దీవెల బాబు, తూము వీరభద్రరావు, అనుమోలు బుద్దిసాగర్, పగడాల లచ్చిరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, జక్కంపూడి కిషోర్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దగ్గుల నాగిరెడ్డి, దుండేటి కేశవరెడ్డి, తుమ్మలపల్లి రమేష్, తాళ్ళ జోసెఫ్, తూము వీరభద్రరావు, గణేశుల రవి, గొడుగునూరి లక్ష్మారెడ్డి, పాశంగులపాటి లక్ష్మీనారాయణ, పొన్నం కృష్ణయ్య, పస్తాం మద్దిరామయ్య, మూకర ప్రసాద్, యుగంధర్, బండి బాలశౌరి, సూదానరసింహారావు పాల్గొన్నారు.

## తుమ్మల జన్మదిన వేడుకలు



దమ్మపేట, నవంబర్ 15 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గండుగులపల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమోంలో భారీ కేక్ కట్చేసి మంత్రి తుమ్మలకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పలువురికి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప భక్తులకు అన్నదానం

కల్లూరు, నవంబర్ 15, ప్రభాతవార్త



కల్లూరు పట్టణంలో మధిర రోడ్డులో గల నాగుబండి శ్రీనివాసరావు నూతన భవనంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ఆధ్వర్యంలో శుక్రవారం సుమారు 350 మంది అయ్యప్పభక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమంలో ఉన్న అయ్యప్పల సన్నిధిలో భారీ కేక్ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మహిళీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, అఖిల భారత ధర్మ ప్రచార అయ్యప్పల ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## పౌర్ణమి సందర్భంగా పలు ఆలయాల్లో భక్తుల కోలాహలం

బూర్గంపహాడ్,నవంబర్ 15,(ప్రభాతవార్త): కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా శుక్రవారం మండలంలోని శైవ క్షేత్రాలతో పాటు పలు ఆలయాల్లో సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచి పలు ఆలయాల్లో దీపాలంకరణ చేసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో కొలువైయున్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు మురళీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు మహిళా భక్తులచే మహా దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో



భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు అలాగే శివాలయంలో శివ లింగాకృ తిలో దీపాలంకరణ ఓం స్వస్తిక్రూ పాలలో దీపాలంకరణ చేశారు ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హక్కుల కోసం బ్రిటిష్ వారితో పోరాడిన వీరుడు బిర్సా ముండా

**-నేటి యువత బిర్సా ముండాను ఆదర్శంగా తీసుకోవాలి**

**-గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**-ఐటిడిఏ ద్వారా విడుదలయ్యే ప్రతి పథకాలను సద్వినియోగం చేసుకోండి**

**-యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు అన్ని రకాల సౌకర్యాలు**

**-త్వరలో ఈ జిల్లాను పర్యాటక జిల్లాగా అభివృద్ధి చేస్తాం**

**-భద్రాద్రిలో ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు**

**-పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యేలు జారే, పాయం,డా. తెల్లం**



భద్రాచలం, ప్రభాతవార్త : పట్టుమని ఈ నేల మీద పాతికేళ్ళు మాత్రమే జీవించినా ఆదివాసులకు ఆరాధ్య దైవంగా మారి వారి హక్కుల కోసం బ్రిటిష్ వారితో పోరాడిన వీరుడు బిర్సా ముండా అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో బిర్స ముండా 150వ జయంతి, పీఎం ధర్తీ అభజాన్ జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం సందర్భంగా అశ్వారావుపేట, భద్రాచలం, పినపాక మరియు వివిధ శాఖల అధికారుల సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ... కుంతి, తామర్ భాషీయా, రాంచి ప్రాంతాలను సరిహద్దులుగా చేసుకొని ఆదివాసి హక్కుల కోసం మిలిటెంట్ ఉద్యమాన్ని నడిపాడని, భిర్సయిత్ మతాన్ని స్థాపించి ఆదివాసులు ఆయనను దర్శీలకు దేవుడిగా కొలిచారని, ఆదివాసి ప్రతిఘటన ప్రమాదాన్ని గుర్తించిన బ్రిటిష్ పాలకులు ఆయనను అరెస్ట్ చేసి 1900 జూన్ 6న విష ప్రయోగంతో హతమార్చారని ఆయన అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి గిరిజన యువత ఆదివాసీల అభివృద్ధి కొరకు కంకణం కట్టాలని, సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా వృద్ధిలోకి తేవాలని అన్నారు. ఆదివాసి గిరిజనులకు జ్ఞాపకశక్తి తెలివితేటలు అపారమని సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రకృతి వ్యవసాయంతో పంటలు పండించుకొని ఆరోగ్యంగా జీవిస్తున్నారని అలాగే ఆదివాసి సాంప్రదాయాలు చాలా గొప్పవని అన్నారు. అలాగే నేటి గిరిజన విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొని మన జిల్లాకు ఓవరల్ ఛాంపియన్షిప్ సాధించడం చాలా గొప్ప విషయం అని ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నానని, ప్రతి గిరిజన విద్యార్థి ప్రతి క్రీడలలో పాల్గొనాలని, ఆదివాసి గిరిజన గ్రామాలను అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లడానికి మన జిల్లాలో అపారమైన పర్యాటక స్థలాలు ఉన్నాయని, త్వరలో ఈ జిల్లాను పర్యాటక జిల్లాగా అభివృద్ధి దిశగా తీసుకువెళ్తానని, సీతారామచంద్ర స్వామి దేవస్థానం కు వచ్చే భక్తులు తప్పనిసరిగా ఈ జిల్లాలో ఉన్న పర్యాటక కేంద్రాలను సందర్శించి వెళ్లడానికి బెండలపాడు తుమ్మలచెరువు దామరతోగు అటుకులపాడు గ్రామాలను పర్యాటక దర్శనీయ స్థలాలుగా గుర్తించామని అలాగే మట్టితో కట్టిన ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. భక్తులు నేరుగా మ్యూజియంను సందర్శించి ఈ గ్రామాలలో బస చేసే విధంగా ఏర్పాటు చేస్తామని, గిరిజన వంటకాలు కూడా



వారికి రుచి చూపించి ఈ జిల్లా యొక్క పేరు ఇతర రాష్ట్రాలలో మారుమోగేలా కృషి చేస్తామని అన్నారు.

**-గిరిజనులు ప్రతి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

గిరిజన అభివృద్ధి ప్రాధాన్యత సాధికారత, గిరిజనుల అభ్యున్నతి కొరకు పాటుపడిన మహోన్నత వ్యక్తి బిర్సముండా అని, 19వ శతాబ్దంలో నా అనే జాతి నవ సమాజ నిర్మాణానికి స్ఫూర్తి దాత అని ఆయన జయంతి రోజు ఆయనను స్మరించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కొరకు తెలంగాణ ప్రభుత్వం గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన తండాలో, గూడేలకు అత్యధిక నిధులు విడుదల చేస్తున్నారని గూడెంలోనూ అభివృద్ధి చేయడంతో పాటు ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు వాటి విలువలు కాపాడుకోవడానికి ముఖ్యంగా ఆదివాసి భాషను నేటి యువత కాపాడుకోవడానికి కంకణం బద్ధులై ఉండాలని, ఐటీడీఏ ఏర్పాటు చేసింది గిరిజనుల అభివృద్ధి కోసమే అని ఐటీడీఏ ద్వారా విడుదలయ్యే ప్రతి పథకాలు ఆదివాసి గిరిజనులు సద్వినియోగం చేసుకొని ముందుకు పోవాలని అన్నారు.



**-గిరిజనాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం**

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం**

ఆదివాసి గిరిజనుల అభివృద్ధికి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేయలేని అభివృద్ధి ఒక సంవత్సరంలో ఎంతో అభివృద్ధి చేసిందని ముఖ్యంగా గిరిజనుల అభివృద్ధి కొరకు అత్యధికంగా నిధులు విడుదల చేసిందని, విద్యా వైద్యం మన జాతిని సంస్కృతిని ఆచార వ్యవహారాలు సాంప్రదాయాలు కాపాడుకొని ముందుకు పోవాలని అన్నారు. ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కొరకు విద్యా వైద్యం తో పాటు మారుమూల ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్హులైన ప్రతి ఒక్కరికి ట్రైకర్ రుణాలు, ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలలు, మన ఊరు మనబడి కింద అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగిందని అన్నారు.

**-గిరిజనులు అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు పోవాలి**

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మన హక్కుల కోసం మన్యం దొర అల్లూరి సీతారామరాజు, మొరం భీమ్ బిర్షా ముండా వంటి మహనీయులు పోరాటం ఫలితంగా రాజ్యాంగంలో మనకు హక్కులు కల్పించడం వలన 1/70 చట్టం, పీసా చట్టం అటవీ భూములలో పోడు కొట్టుకునే అవకాశం మనకు కలిగిందని, నీళ్ల నిధులు నియామకాలు చేయడానికి ఆదివాసి గిరిజనులకు ప్రత్యేకంగా రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, ఆదివాసి గ్రామాలు విద్య పరంగా అభివృద్ధి చెందడానికి కొత్త ఉపాధ్యాయ పోస్టులు 11064 గిరిజనులకే కేటాయించడం జరిగిందని వచ్చిన అవకాశాలను ఆదివాసి గిరిజనులు అందిపుచ్చుకొని ముందుకు పోవాలని అన్నారు. మన జిల్లా,ఐటీడీఏ పరిధిలో ఉన్న ప్రజలకు గిరిజనులకు సేవలు అందించడానికి జిల్లా కలెక్టర్ తో పాటు ప్రాజెక్టు అధికారి చాలా ఉత్సాహం చూపిస్తున్నారని అందుకు ప్రజలు గిరిజనులు విద్యా వ్యవసాయం పరంగా ముందుకు పోవాలని, అలాగే ఐటీడీఏ ద్వారా లభించే పథకాలు అర్హులైన ప్రతి గిరిజనులకు అందజేస్తే గిరిజనులు అభివృద్ధి దశగా వెళతారని ఆయన అన్నారు.

**-నిధులు మంజూరు చేయడం హర్షణీయం**

**-ట్రై కార్ జీఎం మరియు ప్రత్యేక అధికారి శంకర్రావు**

బిర్సా ముండా 150 వ జయంతిని పురస్కరించుకొని మన ప్రధానమంత్రి ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండ గౌరవ దినోత్సవ సమారోహం సందర్భంగా భారతదేశంలోని ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కొరకు రూ.6600 కోట్ల రూపాయల పథకం ప్రారంభోత్సవం చేసి అవి తొందరగా నిర్మాణాలు చేపట్టి ప్రజలకు అంకితం చేశారు. మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో గ్రామీణ రోడ్లు పాఠశాలలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిరుద్యోగ యువతీ యువకులకు సబ్సిడీ రుణాలతో పాటు గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని దానిని ఆదివాసి గిరిజనులు అందిపుచ్చుకొని అభివృద్ధిలోకి రావాలని, ఈరోజు ప్రారంభించిన ఈ పథకం సంవత్సరం పాటు అభివృద్ధి దిశగా పయనించాలని, ఈ పథకాల అమలుకు ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించి గ్రామంలోని సమస్యలు ప్రజల సమక్షంలో తీర్మానించి జిల్లా కలెక్టర్కు నివేదించి దాని ద్వారా ప్రభుత్వానికి పంపి నిధులు విడుదల కాగానే గ్రామంలోని అభివృద్ధి పనులు జరిగేలా చూడడానికి ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆయన అన్నారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అశ్వాపురం మండలం నడిపిరెడ్డిగూడెంకి చెందిన వైశాలి రెడ్డి పై చదువుల కోసం రూ.11520 రూపాయల చెక్కును, గోగులపూడి గ్రామానికి చెందిన కొండరేట్ల గిరిజనులకు కుల ధృవీకరణ పత్రాలు మరియు చర్ల మండలం నిరుద్యోగ గిరిజన యువకులకు ఆటో రిక్షా పంపిణీలు చేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు చిరు సత్కారం నిర్వహించారు. అంతకుముందు ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రై కార్ జీఎం శంకర్రావు, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి ఆర్ డి ఓ విద్యాచందన, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏవో రాంబాబు, ఏ సీఎం ఓ రమణయ్య, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, డి టి ఆర్ వై ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, డి ఎం హెచ్ ఓ భాస్కర్, ఇతర యూనిట్ అధికారులు, సిబ్బంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఎస్ హెచ్ జి మహిళలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు





*కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త:*

నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, విద్యార్థులు చదువుతో పాటు ఆటపాట్లో కూడా రాణించాలని కొత్తగూడెం మండల విద్యాశాఖాధికారి ప్రభుదయాళ్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని జిల్లా ప్రధాన గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు నిర్వహించిన కార్యక్రమానికి కొత్తగూడెం ఎంఈఓ ఎం. ప్రభు దయాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ... చదువు జీవితాల్లో వెలుగులు నింపుతుందని ,కష్టం తో కాకుండా ఇష్టంతో చదువాలని అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పిల్లల్లో దాగున్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. విద్యార్థిని విద్యార్థులు చదువులతో పాటు ఆటపాటల్లో, సాంస్క ృతిక కార్యక్రమాల్లో ముందుండి పోటీ తత్వాన్ని అలవర్చుకొని బహుమతులు సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, భావంతో కూడిన పద్యాల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన చిత్రాలను చూసి ఆయన విద్యార్థులను అభినందించారు .

## ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



*జూలూరుపాడు ప్రభాతవార్త:*

కార్తిక పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది కార్తీక పౌర్ణమి శుక్రవారం కావడంతో మహిళలు వేకువ జాము నుండి ఆలయానికి చేరుకున్నారు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు భక్తులు వెలిగించిన దీపపు కాంతులతో ఆలయ ప్రాంగణం శోభాయమానంగా తయారైంది కాకతీయుల కాలంనాటి ఏకైక శివాలయం కావడంతో మండలంలోని జూలూరుపాడు గుండపూడి నరసాపురం బేతాలపాడు అన్నారు పాడు తదితర గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకున్నారు ఆలయ పూజారి మధు కుమార్ శర్మ స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు శంభో శంకర హర హర మహాదేవ అంటూ హరినామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది

## తండాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం

### - అంబసత్రం భూములపై హక్కులు కల్పనకు కృషి



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 15 - ప్రభాతవార్త:*

గిరిజన తండాలపై ప్రేత్యేక ద్రుష్టి సారించి ప్రజలకు కావాల్సిన మోలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం లాలుతండా గ్రామపంచాయతీకి చేందుకు చెందిన 20 కుటుంబాలు శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో జరిగిన కార్యక్రమంలో కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, త్రాగునీటికోసం ఇబ్బందులు పడుతున్న గిరిజన గ్రామాలకు గుర్తించి సత్వర కల్పనకు కృషిచేస్తున్నామని, ఇప్పటికే వివిధ పథకాల్లో నిధులు మంజూరు చేయించి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని, మిగిలి పనులను త్వరలో పూర్తి చేస్తామన్నారు. లాలుతండా, సీతారాంపురం పరిసర ప్రాంతాలకు చెందిన గిరిజనులు అనాదిగా అంబాసత్రం భూములు సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నారని, వీరికి ఆ భూములపై ఎలాంటి హక్కు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వీరికి భూములపై పూర్తి హక్కు కల్పించేందుకు కృషి జరుగుతోందని, అదేవిధంగా రైతు భరోసా, పంట రుణాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు ప్రజలకు సేవలందించడం ద్వారా పార్టీని మరింత విస్తరించాలన్నారు. 20 కుటుంబాలవారు వాంకుడోతు భీముడు, హత్తిరమ్, బానోత్ చందర్, గోపాల్, శంకర్, బాలు, అనిల్, రంగ నాయకత్వంలో సిపిఐలో చేరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, నేరెళ్ల రమేష్, నూనావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, బోడా రాములు, మోతిరాం, జర్పుల శ్రీనివాస్, రవి, నర్సమ్మ, రంగా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయఆదివాసీ ఆత్మగౌరవదివాస్

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 15 - ప్రభాతవార్త:*




భద్రాద్రిజిలా కేంద్రంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో భగవాన్ బిర్సా ముండా గారి 150వ జయంతి (ఆదివాసీ ఆత్మ గౌరవదివాన్ ) వేడుకలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పీసాచట్టం, 1/70చట్టం, ఆర్వోఎఫ్ఆర్ అటవిహక్కులచట్టాలపై, ఆదివాసీహక్కులరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణ్నె.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి తి.సాంబయ్య, పీసాకమిటీ ఉపాధ్యక్షులు వంక.కార్తీక్, కార్యదర్శి పూణె.మహాలక్ష్మి, శిబీది వైద్యురాలు పాయం.పుష్పభారతి, తివిలీ పాయం.లక్ష్మి, ఆశ యశోద, నాగేందర్, పుష్పరాజ్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్3 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 15 - ప్రభాతవార్త:*

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్3 పరీక్షలు ఈ నెల 17, 18 తేదీల్లో జిల్లాలోని 39 కేంద్రాల్లో జరుగుతాయని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తెలిపారు. 13478 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారన్నారు. అభ్యర్థులు సకాలంలో చేరాలని, సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, లాగ్ టేబుల్స్, బ్యాగులు నిషేధమని చెప్పారు. బయోమెట్రిక్ విధానం కారణంగా మెహందీ, టాటూలు పెట్టకుండా ఉండాలని సూచించారు.

## ఆర్టీసీ ప్రయాణ సేవలు మరింత మెరుగుపడాలి



*కొత్తగూడెం, నవంబర్ 15 - ప్రభాతవార్త:*

ఆర్టీసీ ప్రయాణ సేవలు మరింత మెరుగుపడేలా ఆర్టీసీ యాజమాన్యం కృషి చేయాలని, ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పించి ప్రజల ప్రయాణ కష్టాలని తీర్చాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం డిపో నుంచి హైద్రాబాద్ మియాపూరుకు నూతనంగా ఏర్పాటు చేసిన ఇంద్రా ఏసి బస్సులు శుక్రవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ చాలా ఏజెన్సీ గ్రామాలకు ఆర్టీసీ ప్రయాణసేవలను అందించే పరిస్థితి లేదని, ఆదాయాన్ని పరిగణలోకి తీసుకొని బస్సులను రద్దు చేస్తే ప్రజలు ఇబ్బందులకు గురి అవుతారన్నారు. ప్రవేటు బస్సులు, ఇతర ప్రైవేటీ వాహనాల నుంచి ప్రజల ద్రుష్టి మళ్లించి మెరుగైన సేవలు అందించడం ద్వారా ఆర్టీసీ బలోపేతం చేయాలన్నారు. కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాల నుంచి ఇతర నగరాలకు, పట్టణాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలనీ, గతంలో రద్దు చేసిన హైదరాబాద్ సర్వీసులను పునరుద్దరించాలని అధికారులకు సూచించారు. కొత్తగూడెం బస్టాండును నూతన హంగులతో నిర్మించేందుకు సంబంధిత అధికారులకు, మంత్రులకు ప్రతిపాదలను అందించడం జరిగిందని తెలిపారు. ఆర్టీసీని ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సునీత, కంట్రోలర్లు వై నాగేశ్వరరావు, జాకబ్, నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, కందుల భాస్కర్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, భూక్యా దస్రు, యూసుఫ్, జక్కుల రాములు, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ బిస్రా ముండా జయంతి

*చంద్రుగొండ ప్రభాతవార్త*

ఆదివాసి ముద్దుబిడ్డ భగవాన్ బిస్రా ముండా. 150 వ జయంతి వేడుకలను మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు గ్రామసభలు నిర్వహించారు బిస్రా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్య లయాల ప్రాంగణంలో మొక్కలు నాటారు గిరిజన సమాజానికి ఆయన చేసిన సేవలను వత్తులు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్ ఎంపీఓ ఖాన్ పంచాయతీ సెక్రెటరీ లు. నాయకులు భోజనం రమణ ఉపతల ఏడుకొండలు రసూల్ బాక్సీ బొర్రా సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తుమ్మల జన్మదిన వేడుకలు



*చంద్రుగొండ ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యవసాయ శా ఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావ్ పుట్టిన రోజు శుక్రవారం పార్టీ ఆఫీసులో భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు స్వీట్లు మిఠాయిలు పంచిపెట్టిన సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాలోత్ భోజ్య నాయక్, మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరరావు ఇలాంటివి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లమోతు వెంకటరమణ, ఉప్పతల ఏడుకొండలు, గాదె శివ ప్రసాద్, తుమ్మల పల్లి సురేష్, రసూల్, కేసబొయిన నర్సింహరావ్, ఫజిల్ బక్షి, ఇమ్రాన్, రామారావ్, లక్ష్మణ్, రామదాసు, సాంబ, కాశీ, రాములు, రుక్మిణి, నర్సంహరావ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు

## రేపు పాల్వంచలో ఆర్యవైశ్యుల కార్తీక వనభోజనాలు

*పాల్వంచ టౌన్, నవంబర్ 15 - ప్రభాతవార్త:*

పాల్వంచ పట్టణంలో కార్తీకమాసం సందర్భంగా ఈనెల 17వ తేదీ ఆదివారం నాడు ఆర్యవైశ్యుల వనభోజనాలు నవభారత్ లోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ లో ఏర్పాటు చేశారు. ఈ వనభోజనాల కార్యక్రమములో సాంస్క ృతి కార్యక్రమాలు, ఆటలు, పాటలు, మరియు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ ఒకచోట చేరి ఆనందంతో ఉండగలిగే ఈరోజు అని, ఇంకా అనేక కార్యక్రమములు జరుగుతాయి అని ఆర్యవైశ్య కార్తీక వనహోత్సవ ట్రస్ట్ నాయకులు చలవాది ప్రకాష్, అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సన్నాహక కార్యక్రమంలో దేవి ప్రసాద్, సంకా రవి, గూడెపు శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, డోగిపర్తి సతీష్, పసుమర్తి నాగేశ్వరరావు, పెండ్యాల సతీష్, చిల్లంచర్ల గిరిధర్, గర్రె శివ, కొత్తగుండ్ల కుటుంబరావు. చవ్వ సంతోష్ . తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ వ్యాఖ్యలను ఖండించిన ఐఎన్‌టీయూసీ నేతలు



రుద్రంపూర్, నవంబర్ 15 - ప్రభాతవార్త:
కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్‌లో శుక్రవారం ఐఎన్టీయూసీ అధినాయకత్వం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది, ఏఐటీయూసీ యూనియన్ అధ్యక్షులు గోదావరిఖనిలో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఐఎన్టీయూసీ యూనియన్ నాయకత్వం తీవ్రంగా ఖండిస్తుందని ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ దొంగే, దొంగ దొంగ అనే చందనంగా వారి వ్యాఖ్యలు వారికే చ్చేదేలు ఉన్నాయని, ఐఎన్టీయూసీ అధినాయకత్వం యాజమాన్యంతో చర్చలు జరిపి కార్మికులకు రావలసిన సదుపాయాలు, హక్కులు, సాధిస్తుంటే, అలాగే కార్మికులకు అవసరమైన అభివృద్ధి పనులు జరుగుతుంటే చూసి ఓర్వలేక అవాకులు చవాకులు పేలుతున్నారని, ఐఎన్టీయూసీ యూనియన్ కొత్తగూడెం ఏరియా ద్వారా తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీలు తీగల క్రాంతికుమార్, విప్లవ రెడ్డి, ఫిట్ కార్యదర్శులు గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాషా, ఈ.మోహన్ రెడ్డి, శనిగరపు కుమార్, కే, నట్రాజ్,ఎస్. రామారావు,గాజే. బాలాజీ, డి.శంకర్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోల్కొండ నవీన్, జల్లి.కిరణ్, మురళీకృష్ణ, వెంకటస్వామి, రవీందర్, శ్రీమన్నారాయణ, చందులాల్, అంకుష్, క్రాంతి కుమార్, కే కుమార్, సాంబశివరావు, ఎర్రబల్లి ఈశ్వర్, బాబుదిన్, శ్రీకాంత్ శర్మ, శ్రీహరి, అధర్, లక్పతి, వసంత్ కుమార్, చంద్రశేఖర్, రాజయ్య, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు

## గణేష్ టెంపుల్‌లో కార్తీకపౌర్ణమి పూజలు



కొత్తగూడెం టౌన్, నవంబర్ 15 - ప్రభాతవార్త:
దేవాదాయ ధర్మాదాయ శాఖ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పట్టణంలో వేంచేసియున్న శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానములో గల శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారికి కార్తీక మాసమును పురస్కరించుకొని కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమాలలో భాగముగా తెల్లవారుజామున. 04.00 గం.ల




నుండి కార్తీక పౌర్ణమి సందర్భముగా భక్తులు 365 ఒత్తులతో కార్తీక దీపారాధనలు, ఉ. 06.00 గం.లకు విఘ్నేశ్వర పూజ, మహన్యస పూర్వక రుద్రాభిషేకాలు, శ్రీ స్వామివారి అలంకరణ, సా.06.00 ని.లకు నక్షత్ర హారతి, ఆకాశ దీపారాధన, దీపోత్సవము, సా. 6.30 ని.లకు జ్వాలా తోరణం కార్యక్రమము, సా. 07.00 గం.లకు విరాట్ విశ్వరూప సేవ మొదలగు కార్యక్రమాలు నిర్వహించబడినవి. అధిక సంఖ్యలో భక్తులు కార్తీక దీపారాధనలు చేసుకొని, శ్రీ స్వామివారి మహన్యస పూర్వక రుద్రాభిషేకములు, జ్వాలాతోరణం మరియు విరాట్ విశ్వరూప సేవలో పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు. ఆలయ ఈవో రజినికుమారి ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు.

## తేమ, తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

పాల్వంచ టౌన్, నవంబర్ 15 - ప్రభాతవార్త:
తేమ, తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోములగూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. గోనె సంచులు అందుబాటులో ఉంచాలని, కేంద్రాలకు వచ్చిన దాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ముత్యాల విశ్వనాథం, ఎంపీడీవో, ఎంపీవో, సొసైటి ఉపాధ్యక్షుడు, డైరెక్టర్లు పాల్గొన్నారు.,

## ఆలయాల్లో కార్తీక పౌర్ణమి సందడి - దీపాలు వెలిగించిన భక్తులు




కొత్తగూడెం టౌన్, నవంబర్ 15 - ప్రభాతవార్త:
జిల్లా కేంద్రమైన కొత్తగూడెంతో పాటు పరిసర ప్రాంతాల్లోని శైవ ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. కార్తీక పౌర్ణమి సందర్భంగా వేకువ జామునే భక్తులు ఆలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించి పూజలు




చేశారు. అధిక సంఖ్యలో భక్తులు ఒకేసారి ఆలయాలకు చేరుకోవడంతో శివాలయాలన్నీ రద్దీగా మారాయి. ఆలయ కమిటీ సభ్యులు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలోని గణేష్ టెంపుల్ ఆవరణలో ఉన్న దుర్గా మల్లికార్జున స్వామి ఆలయంతో పాటు ప్రగతినగర్ శివాలయం భక్తులతో కిటకిటలాడాయి. కార్తీకపౌర్ణమి కావడంతో భక్తులు దీపాలు వెలిగించి తమను చల్లంగా చూడాలని మొక్కుకున్నారు.

## కార్మిక సమస్యలపై గుర్తింపు సంఘాల నిర్లక్ష్య వైఖరిని ఖండించాలి

రుద్రంపూర్, నవంబర్ 15 - ప్రభాతవార్త:



కొత్తగూడెం సింగరేణి ప్రాంతంలో గల ఫైవ్ గని ప్రాంతము నందు సింగరేణి కార్మికుల సమస్యలపై టీబీజీకేఎస్ సెంట్రల్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘాలు కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయని ఆయన అన్నారు . ఇప్పటికైనా గుర్తింపు సంఘాలు కార్మిక సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు . లేనియెడల టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఉద్యమం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో బాబు క్యాంపు మాజీ ఎంపీటీసీ ,టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసన వీరభద్రం , టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు

## గౌతంపూర్‌లో గురునానక్ జయంతి




రుద్రంపూర్, నవంబర్ 15 - ప్రభాతవార్త:
మండలంలోని గౌతంపూర్ పంచాయతీ కార్యాలయంలో గురునానక్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పెద్దలను సన్మానించుకున్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు.

## రూ.6 వేలు విలువ చేసే గుట్కా ప్యాకెట్లు పట్టివేత

పాల్వంచ క్రైం, నవంబర్ 15 - ప్రభాతవార్త:
మండలంలోని తోగ్గూడెం గ్రామంలో వాంకుడోత్ శంకర్ కిరాణ షాపు వద్ద సుమారు రూ.6 వేలు విలువ చేసే నిషేదిత గుట్కా ఉన్నట్లు రూరల్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో రూరల్ ఎస్సై తన సిబ్బందితో అక్కడికి చేరుకొని తనిఖీ చేయగా గుట్కా ప్యాకెట్లు పట్టుబడ్డాయి. వెంటనే శంకర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.,




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## సిపిఎం 9వ మండల మహాసభ జయప్రదం చేయండి



ములకలపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:
మాదారంలో ఈనెల 21న జరిగే సిపిఎం 9వ మండల మహాసభను జయప్రదం చేయాని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సభల్లో మండల వ్యాప్తంగా అనేక పోరాటాలకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో భూమి, కూలి పోరాటాలు నిర్వహించామని అన్నారు. పోడుభూముల పోరాటంలో అనేక మంది జైలు జీవితం గడిపారని, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించామన్నారు. భూమిలేని నిరుపేదలకు భూమి ఇప్పించిన ఘనత ఎర్రజెండాకే దక్కుతుందన్నారు. ఆదివాసీ సమస్యలపై, దళితుల సామాజిక న్యాయం కోసం పోరాటాలు ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఈ సభల్లో ప్రజా సమస్యలపై కీలక తీర్మానాలు ప్రవేశపెట్టి సమరశీల ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించేందుకు తీర్మానించేయబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పొడియం వెంకటేశ్వర్లు, మాలోత్ రావూజా, గొగ్గల ఆదినారాయణ, ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, కుంజా రామ్మూర్తి, గోపగాని లక్ష్మి నర్సయ్య, వెంకటనర్సయ్య, శ్రీరాములు, సున్నం శ్రీను, పాయం అమల తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో ఛండీహోమం




పాల్వంచ టౌన్, నవంబర్ 15 - ప్రభాతవార్త:
మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయంలో ఛండీహోమం జరిగింది. దేవస్థాన ఆవరణలో ఉన్న యాగశాలలో పూజలు చేశారు. మేళతాళాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహాలను దేవాలయం నుంచి యాగశాలకు తీసుకొచ్చి మండ పారాధన, గణపతి పూజలు, ఛండీహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. 28 మంది దంపతులు పాల్గొని ఈ హోమం జరిపించారు. అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అదే విధంగా ఆలయంలో అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈవో రజినికుమారి ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు.

## అధికారులపై దాడులు అప్రజాస్వామ్యానికి నిదర్శనం

పాల్వంచ టౌన్, నవంబర్ 15 - ప్రభాతవార్త:
ప్రభుత్వ పథకాల అమలులో అధికారులపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ శుక్రవారం పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మా కంపెనీ కోసం అభిప్రాయ సేకరణ కోసం వెళ్ళిన అధికారుల మీద దాడి చేసిన వారు ముమ్మాటికీ చట్ట వ్యతిరేకులని కొన్ని అరాచక శక్తులు వారి రాజకీయ పబ్బం కోసం దళిత,గిరిజన రైతులను రెచ్చగొట్టి జిల్లా కలెక్టర్,ఆర్డీఓ స్థాయి అధికారులపై దాడికి ఉసిగొల్పారని ఇది సరైంది కాదన్నారు.అధికారులపై దాడులకు పూనుకోవడాన్ని ప్రజాస్వామిక వాదులు ఖండించాలన్నారు.అధికారులపైజరిగినదాడినితీవ్రంగా ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మధిరలో ప్రారంభమైన బాలోత్సవ్





## అలరించిన శాస్త్రీయ జానపద గ్రూప్ నృత్యాలు

మధిర నవంబర్ 15 ప్రభాతవార్త

మధిర పట్టణంలోని రామభక్త సీతయ్య కళాపరిషత్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం పురస్కరించుకొని, 27వ జాతీయ స్థాయి మధిర బాలోత్సవ్ పోటీలను ఏర్పాటు చేశారు. శుక్రవారం పోటీలను స్థానిక శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో కళాపరిషత్ బాధ్యులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, బాబ్జి, ఎంఈఓ వై ప్రభాకర్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లుగా ఉన్న మధిర ప్రాంతంలో భావితరాలకు ఈ కళలను అందించేందుకు కళా పరిషత్ ఆధ్వర్యంలో 27 ఏళ్లుగా చేస్తున్న కృషిని అభినందించారు. విద్యార్థి దశలో వారిలో ఉన్న కళ ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయని ఎంఈఓ పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని హైదరాబాద్ వరంగల్ భద్రాచలం పాల్వంచ కొత్తగూడెం ఖమ్మం సత్తుపల్లి తల్లాడ కల్లూరు వీఎం బంజర వైరా ఎర్రుపాలెం, బోనకల్ కోదాడ,ఆంధ్ర ప్రాంతం నుండి విజయవాడ నందిగామ జగ్గయ్యపేట గంపలగూడెం ఊటుకూరు మొదలగు ప్రాంతాల నుండిప్రాంతాల నుండి ఈ పోటీలకు విద్యార్థినిలు హాజరై శాస్త్రీయ నృత్యాలు జానపద నృత్యాలు గ్రూప్ డాన్సుల విభాగాల్లో వారి ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులకు వారి ప్రదర్శనలు అనంతరం ప్రశంసా పత్రాలను జ్ఞాపకాలను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమాలు శనివారం కూడా జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎన్ఆర్ఐ పేరెంట్స్ కమిటీ ఖమ్మం ఉపాధ్యక్షులు వై శ్రీనివాసరావు , ఆర్ రవికుమార్ సహాయ కార్యదర్శి, బి. రాధాకృష్ణ, పారుపల్లి సురేష్ రాందాస్ కృష్ణమూర్తి, కళ్యాణం పుల్లారావు, రోశయ్య చౌదరి, హరినాథ్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పేద కుటుంబానికి మండల ఆర్యవైశ్య సంఘం చేయూత



బోనకల్ ప్రభాతవార్త

మండలం, రావినూతల గ్రామంలో చెడే నాగేశ్వరరావు ఇటీవల కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకున్నాడు. నాగేశ్వరరావు కుటుంబం చాలా ఆర్థిక ఇబ్బందిలో ఉన్నారు. కిడ్నీ ఆపరేషన్ కు దాదాపు నాలుగు లక్షలు ఖర్చు అయినవి. వీరి ఆర్థిక, ఆరోగ్య ఇబ్బందులను గమనించిన బోనకల్ మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెడే వెంకటేశ్వరరావు దాతల దృష్టికి తీసుకెళ్లగా బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం 5000/, చింతకాని మండలం ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు నాగుబండి వెంకటనారాయణ 2000, రంగ సత్యనారాయణ1000,చౌడవరపు బాబు 1000, ముదిగొండ మండల నాయకులు నాళ్ల కృష్ణ ప్రసాద్ 1000, కటకం శ్రీనివాస్ 1000, చెన్నా భాను 1000, వెచ్చా శ్రీను500,గుర్రం పార్వతి 500, ఇమ్మడిశెట్టి నారాయణ 500, కొంకిమళ్ళ వెంకటేశ్వర్లు 116 మొత్తం 13600 లను శుక్రవారం బోనకల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు బాధితుడు చెడే నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో చెడే వెంకటేశ్వరరావు, గుర్రం పూర్ణచంద్రరావు, చెన్నా భాను, మిరియాల రవి, తెల్లాకుల శ్రీనివాస్, రంగా జనార్ధన్, పల్లపోతుల గోపి, బచ్చు వెంకటేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వర్లు బాధితుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట

మధిర రూరల్ నవంబర్ 16 ప్రభాతవార్త



మధిర పట్టణ సెక్షన్ విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆత్కూరు గ్రామంలో రైతులకు విద్యుత్ వినియోగించు సమయంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, అదేవిధంగా మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు అమర్చుకోవాలని, వ్యవసాయ ట్రాన్స్ఫార్మరుల కాల పరిమితి పెరిగేలా తీసుకోవలసిన తగు జాగ్రత్తలు తెలియజేస్తూ పొలం బాట కార్యక్రమం ద్వారా ప్రజలకు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ సెక్షన్ ఏఈ ఎస్. అనిల్ కుమార్, ఎస్ఎల్ఐ శ్యామ్, లైన్ ఇన్స్పెక్టర్లు హుస్సేన్, రాజారత్నం, జేఎల్ఎం బాబురావు ఈదర కొండలరావు పాటు ఆత్కూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సీసీఐ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ





తల్లాడ, నవంబర్ 15, ప్రభాతవార్త

రైతులు నాణ్యమైన పత్తి తీసుకువచ్చి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందాలని కల్లూరు ఆర్డీఓ రాజేందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న కేంద్రానికి వెళ్ళి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన పత్తిని మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని, దళారుల్లా వచ్చి మద్దతు ధర పొందాలంటే మద్దతు ధర రాదని స్పష్టం చేశారు. తేమ శాతం 12 ఉంటేనే మద్దతు ధర లభిస్తుందని, అత్యాశతో తేమ శాతం ఎక్కువగా ఉంటే ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. అసిస్టెంట్ సెక్రటరీ వి. వెంకటేశ్వర్లును ఎప్పటికప్పుడు తేమ శాతం పరిశీలించి, నాణ్యత ఉందా లేదా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

కామేపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల సబ్ స్టేషన్ పరిధిలోని ముచ్చెర్ల టౌన్ ఫీడర్, సాతానిగూడెం ఫీడర్, బిఎన్ బంజర ఫీడర్, మద్దులపల్లి ఫీడర్లలోని గ్రామాలకు, వ్యవసాయ మోటార్లకు, ఇండ్లకు శనివారం కరెంట్ నిలుపుదల చేయడం జరుగుతుందని కొత్తలింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు.ఉదయం 8:30 గంటల నుండి 10:30గంట వరకు 33/11కేవీ ఎస్ఎస్ ముచ్చర్లలో రిపేరింగ్ పనులు నిర్వహిస్తున్నందున ఉదయం 8:30 గంటల నుండి 10:30గంటల వరకు కరెంటు సరఫరా ఉండదని తెలిపారు.ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు, రైతులు, వ్యాపారులు, ప్రజలు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

జూలూరుపాడు, నవంబర్ 15 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం మాజీ ఎంపిటిసి దుద్దుకూరి మధుసూదన్ రావు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొడుమూరి కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు నున్నా రంగారావు, ఏ బ్లాక్ అధ్యక్షులు నున్నా కృష్ణయ్య, కొలిపాక వెంకటేశ్వర్లు, పూర్ణకంటి నాగేశ్వరరావు, ఎడ్లపల్లి చిట్టిబాబు, మండల ఓ బిసి సెల్ అధ్యక్షులు గోపు రామకృష్ణ, మండల సేవాదళ్ అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్, మహిళా నాయకురాలు గుగులోత్ ప్రియాంక, అనగంటి లక్ష్మి,రామిశెట్టి నాగేశ్వరరావు, ధరావత్ నాగేశ్వరరావు,గుగులోత్ రామచంద్రు,గుగులోత్ రాంబాబు,గుగులోత్ కేవుల్యా,గుగులోత్ బాసి, బానోత్ సురేష్ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కంపెనీ స్థాయి కల్చరల్ మీట్

రుద్రంపూర్, నవంబర్ 15 - ప్రభాతవార్త:



కంపెనీ లెవెల్ కల్చరల్ మీట్ ముగింపు కార్యక్రమం ను రుద్రంపూర్లోని ఆర్సీవోఏ క్లబ్లో నిర్వహించారు. కంపెనీ లెవెల్ కల్చరల్ మీట్ ముగింపు కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జీఎం గారు పాల్గొని విజేతలకు బహుమతులను బహూకరించడం జరిగింది.కొత్తగూడెం ఏరియాలోని కళాకారులు వారు కళలను సాధన చేయుటకు ఎటువంటి వసతి కానీ సాహిత్య పరికరములు కానీ లేవని కొత్తగూడెం ఏరియా జీఎం గారికి వాటిని సమకూర్చాలని అభ్యర్థించడం జరిగింది, అందుకు సానుకూలంగా స్పందించిన జీఎం వారి అభ్యర్థన మేరకు కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగ కళాకారులకు ఖాళీగా ఉన్న ఏదైనా క్వాటర్స్ ను వారికి అలాట్మెంట్ చేయవలసిందిగా సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. అలాగే సాహిత్య పరికరాలను కొనుటకు కూడా పై అధికారులతో చర్చిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కళలను ప్రదర్శించి గెలుపొందిన కళాకారులను స్ఫూర్తిగా తీసుకొని గెలుపొందని కళాకారులు, వారు వచ్చే సంవత్సరంలో అధిక ఉత్సాహంతో కళలను ప్రదర్శించి పాల్గొని గెలుపొందాలని తెలియజేశారు. కంపెనీ లెవెల్ కల్చరల్ మీట్ లో కొత్తగూడెం మరియు కార్పొరేట్ కళాకారులు ఫోక్ సాంగ్, హ్యూమర్ స్కిట్, భరతనాట్యం లలో మొదటి బహుమతి పొందడం జరిగింది అలాగే కూచిపూడి నందు ద్వితీయ బహుమతి పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జీఎం గారితో పాటు ఎస్టఓటు జి ఎం జి.వి.కోటిరెడ్డి, డీజీఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జై గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సీఎంఓఏ ఐ జనరల్ సెక్రెటరీ ఎ. ఉపేంద్ర బాబు, హానర్బుల్ సెక్రెటరీ ఎం.శ్రావణ్ కుమార్, డీజీఎం (ఐ ఈ డి) ఎన్ యోహాన్ జడ్జెస్ ఎన్.సి.హెచ్ ఆచార్య, ఉషా మాధవి, శాంతి శ్రీ, కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జే.రాంబాబు, స్పోర్ట్స్ సూపర్వైజర్ పాస్ నైట్, జనరల్ కెప్టెన్ కె.నాగమోహన్, స్పోర్ట్స్ మెంబర్ సిహెచ్ సాగర్, అలాగే ఇతర ఏరియా స్పోర్ట్స్ సూపర్వైజర్స్, ఇతర కళాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవునూరి జన్మదిన వేడుకలు

బోనకల్, ప్రభాతవార్త

మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల శాంతి నిలయం నందు మధిర వాస్తవ్యులు ఆవునూరి కాళహస్తి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి నిలయంలోని అనాథ దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, మాట్లాడుతూ. జీవితం చాలా చిన్నదని, ఉన్నంతకాలం సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని సూచించారు.

అనంతరం శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ. మధిరలో ఉంటున్న ఆవునూరి కాళహస్తి తన పుట్టినరోజు వేడుకలను శాంతి నిలయం నందు జరుపుకోవడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న దివ్యంగులకు చేయూత అందించాలని కోరారు. శాంతి నిలయంలో నిరంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, సభ్యులు ఆవునూరి కాళహస్తి, ఆవునూరి సామ్రాజ్యం, శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ ఆల్ ఫీ, సిస్టర్ బిజిలీ, సిస్టర్స్ శ్యామల, ప్రేమ, రోజా, లియా తదితరులు పాల్గొన్నారు.









# శైవక్షేత్రాలకు.. పోటెత్తిన భక్తులు

దీవ్యకాంతు లతో సహ్రసదీపాలంకరణ
(జ్యోతిర్లింగార్చన )

## దీపాల వెలుగులతో మురిసిన గోదారమ్మ

-కార్తీక దీపాలతో వెలుగులు విరజిమ్మిన క్షేత్రాలు
-శివనామస్మరణలో మారుమోగిన వీధులు
-పుట్టల వద్ద నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు
-శోభయమానంగా గోదావరి నదీహారతి,జ్వాలాతోరణం

**భద్రాచలం, ప్రభాతవార్త :** కార్తీకమాసంలో వచ్చే నిండు పున్నమిని పురస్కరించుకుని భక్తులు శుక్రవారం భద్రాచలం వద్ద గోదావరి నదీ స్నానానికి పోటెత్తారు. భానుడు రాకముందే చల్లని పొగ మంచులో బయలుదేరి గోదావరి నదీ తీరానికి చేరుకుని చల్లని నీళ్లను సైతం లెక్కచేయకుండా మనస్సులో శివయ్యను తలుచుకుంటూ గౌతమీ నది పుణ్యస్నానమాచరించారు. స్నానమనతరం అరటి డొప్పలపై కుంభోత్తులు పెట్టి కార్తీక దీపాలను వెలిగించి మనస్సులో కోరికలను కోరుకుంటూ గోదావరిలో వదిలారు. గోదావరమ్మ దీపాల వెలుగులతో విరజిమ్మి పులకరించింది. అనంతరం భక్తులు సమీప శివాలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజా కార్యక్రమాలను, అభిషేకాలను నిర్వహించారు. ఉదయం నుంచే దేవాలయాలకు భక్తులకు పోటెత్తడంతో కార్తీక పౌర్ణమి శోభ మరింత సంతరించుకుంది. దేవాలయం ప్రాంగణంలోని ప్రతీ ప్రదేశంలో మహిళా భక్తులకు కార్తీక దీపాలను వెలిగించారు. దీపాల వెలుగులు ... అగరబత్తిల సువాసనాలు ... శివనామస్మరణలతో భక్తుల తనువంత చలించిపోయింది. ఈ సందర్భంగా అర్చకస్వాములు శివలింగాలకు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. పుష్పాలతో, ఫలరసాలతో, విబూధిలతో స్వామి వారికి అభిషేకాలను చేయగా భక్తులు అభిషేకాల్లో పాల్గొని శివయ్య కృపకు పాత్రులయ్యారు. అదేవిధంగా శివాలయం వద్ద ఉన్న యాచకులకు భక్తులు తమ వెంట తెచ్చుకున్న బియ్యం, డబ్బులను ధానం చేశారు. అదేవిధంగా పట్టణంలోని పుట్టల వద్ద నాగేంద్రుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పుట్టలో పాలుపోసి ప్రసాదాలను నివేదన చేశారు. సంతానం లేని దంపతులు సంతాన భాగ్యం కోసం పుట్ట వద్ద గల చెట్లకు ముడుపులు కట్టి ప్రదక్షణలు చేశారు. అనంతరం పలువులు మహిళలు ఉపవాస దీక్షలను చేపట్టారు.

**-భద్రాద్రి దేవస్థానం అనుబంధ శివాలయంలో ప్రత్యేక పూజలు**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన, దేవస్థానానికి కూతవేటు దూరంలో ఉన్న శ్రీఅన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శివాలయ దర్శనం అనంతరం భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనానికి భక్తులకు బారులు తీరారు. భద్రాద్రి దేవస్థానంలో సైతం భక్తులకు కార్తీక దీపాలను వెలిగించడంతో భద్రాద్రి దేవస్థానంలో కార్తీక శోభ మరింత సంతరించుకుంది. సాయంత్రం శివాలయంలో భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రవచనలు, సాంస్కృతిక పాటలు, నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. దీంతో భద్రాచలం పట్టణంలో కార్తీక పౌర్ణమి శోభ మరింత సంతరించుకుని చూపరులను తన్మయానందానికి గురిచేసింది.

**-శోభాయమానంగా గోదావరి నదీహారతి,జ్వాలాతోరణం**


సాయంత్రం భద్రాచలం వద్ద గోదావరమ్మ నదీ కార్యక్రమం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శోభాయమానంగా నిర్వహించారు. దేవస్థానం నుంచి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి గోదావరమ్మకు సమర్పించే చీర సారెలను శిరస్సుపై ధరించి, కోలాటాలు, మేళ తాళాల నడుమ చప్టా దిగువ మీదుగా గోదావరి నదికి చేరుకున్నారు. దేవస్థానంలోని మహిళా సిబ్బందితో కలిసి ఈవో గోదావరమ్మకు అర్చకస్వాముల మంత్రోచర్చరణాల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా చీర సారెలను సమర్పించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చరణాల నడుమ అర్చకస్వాములు గోదావరమ్మకు నదీ హారతిని ఇచ్చారు. నదీ హారతి కార్యక్రమాన్ని వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో గోదావరి నది తీరం వద్దకు చేరుకున్నారు. అదేవిధంగా శ్రీఅన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకుని జ్వాలాతోరణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. జ్వాలా తోరణాన్ని ముందుగా దేవస్థాన ఈవో దంపతులు వెలిగించారు. జ్వాలా తోరణం వెలుగుతుండగా జ్వాలతోరణం కింద శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులతో భక్తులు ప్రదక్షణలు గావించారు. ఈ తరుణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్పీఎఫ్ సిబ్బంది, దేవస్థాన యంత్రాంగం పర్యవేక్షించారు. అనంతరం దేవాలయంలో భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించి శివయ్య కృపకు పాత్రులయ్యారు.

















## శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు

**ఖమ్మంకల్చరల్, నవంబర్15 ప్రభాతవార్త:** కార్తీక పౌర్ణమి సందర్భంగా నగరంలోని శివాలయాలు శుక్రవారం భక్తులతో పోటెత్తాయి. గుంటు మల్లేశ్వరస్వామి ఆలయం, జాలాంజనేయస్వామి దేవాలయం ,కసా ్బబజార్ వేంకటేశ్వరస్వామి ఆలయం,బైపాస్‌లోని ద్వారకమాయి సాయిబాబా మందిరం, సాయిప్రభ నగర్‌లోని సాయిబాబా ఆలయం,వెంకటేశ్వర్ల స్వామి ఆలయం,నర్సింహస్వామి ఆలయం,కాల్వడ్డు అంజనేయ స్వామి దేవస్థానంలో, అన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం తదితర ఆలయాల్లో వైభవంగా కార్తీకపౌర్ణమి వేడుకలు జరిపారు.దేవాలయాల ప్రాంగణం హరహర మహదేవ ..శంభోశంకర ..అంటూ శివనామ స్మరణతో మారుమ్రోగాయి. తెల్లవారు జామున పుణ్యస్నానాలు చేసి దేవాలయాలను దర్శించారు.శివదర్శనం కోసం గంటల తరబడి భక్తులు బారులు తీరారు.ఆలయం ప్రాంగాణాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బల్లలపై దీపోత్సవాన్ని నిర్వహించారు.కార్తీక దీపోత్సవంతో ఆలయాలు దివ్య కాంతులతో వెలిగిపోయ్యాయి. ఈ పర్వదినాన స్వామి వారికి లఘు అభిషేకాలు,ప్రత్యేక పుష్పాలంకరణ,సహస్ర దీపాలంకరణ (జ్యోతిర్లింగార్చన) ,జ్వాలా తోరణం నిర్వహించారు.గోశాల వెంకటేశ్వరస్వామి దేవాలయం లో దరిద్రి నారాయ పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.ప్రతి ఇంటి ముంగిట దీపాలను వెలిగించి బాణాసంచా పేల్చారు.




# మణుగూరులో కార్తీక శోభ

**-శ్రీ శైవ క్షేత్రాల్లో భక్త జనం**

**-అత్యంత భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్15:*





మణుగూరు మండలంలో ప్రజలు శుక్రవారం కార్తీక పౌర్ణమిని అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. అత్యంత పవిత్ర మాసం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ శైవ క్షేత్రాలకు తరలి వచ్చి ఆది దేవుడు శ్రీ నీలకంఠేశ్వరుడిని దర్శించికుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని శ్రీ శైవ క్షేత్రాలు భక్తజనంతో పోటెత్తినవి. దీంతోమణుగూరులో కార్తీక పౌర్ణమి శోభ సంతరించుకుంది. మండల ప్రజలు ఉదయాన్నే పవిత్ర గోదావరిలో పుణ్య స్నానాలు అంచరించి దీపాలు వెలిగించి గోదావరిలో వదిలిపెట్టారు. అక్కడ నుండి తరలి వచ్చిన భక్తులు మణుగూరు శ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయం, మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో శ్రీ మహా శైవ క్షేత్రం, మణుగూరు ఏరియా పీవీ కాలనీలో శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో శ్రీనీలకంఠ్వేరున్ని దర్శింకున్నారు. ఆది దేవుని అనుగ్రహం పొందేందుకు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు,సహస్ర దీపారాధనలు నిర్వహించారు. ఆయా ఆలయాల నిర్వహాకులు భక్తులకు ఇబ్బంది కలగ కుండా సౌకర్యాలు కల్పించారు. ఆలయ కమిటీల నిర్వహాకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరైన వసతులు కల్పించాలి

**-మణుగూరు మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్15:*



ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతలకు సరైన వసతులు కల్పించాలని మణుగూరు మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన శుక్రవారం మండలంలో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం మడావుడిగా ప్రారంభించిందని, వసతులు సరిగా లేనందున రైతులు ఇబ్బంది పడుతన్నారని, రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరీతో వ్యవహారిస్తుందన్నారు. ఆకాల వర్షం వస్తే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు సంచులు, బరకాలు ఏర్పాటు చేయాలని కోరారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్15:*



మణుగూరు మండలంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం మణుగూరు శ్రీశ్రీ నగర్‌లో సభ్యత్వం నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వట్టం నారాయణ దొర, వాసిరెడ్డి చలపతిరావు, మధుసుదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరపాలి

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్15:*



ప్రతి గ్రామంలో సీపీఐ శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరపాలని ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన గురువారం రాత్రి మణుగూరు మండలం బావి కూనవరం గ్రామంలో పార్టీ గ్రామ శాఖ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ పుట్టి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు పెద్ద సవఖ్యంలో కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు, జీవీ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*ప్రభాతవార్త పినపాక, నవంబర్ 15*

మండల పరిధిలోని 33/11రేజు జానంపేట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుంది అని విద్యుత్ ఏ ఈ వేణుగోపాల్ తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం కార్యాలయం నుంచి మాట్లాడుతూ విద్యుత్ సరఫరా చేసే నేపథ్యంలో కలిగిన మరమత్తుల దృష్ట్యా మూడవ శనివారం ఉదయం 9 గంటల నుంచి 11గంటల వరకు ఇ బయ్యారం సబ్ స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలలోని గృహ, వ్యవసాయ సంబందించిన విద్యుత్ సరాఫరా నిలిపివేస్తున్నట్లు ఏ ఈ విద్యుత్ వేణుగోపాల్ తెలిపారు.విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు, రైతులు సహకరించాలని అయన కోరారు.

## మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్లకు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్15:*



మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, కోకన్వీనర్ బొలిశెట్టి నవీన్, మణుగూరు పట్టణ బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కుంట లక్ష్మణ్, కోకన్వీనర్ నూకారపు రమేష్‌లను స్థానిక పద్మశాలి భవన్‌లో పార్టీ మహిళల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల నూతనంగా మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్లు, కోకన్వీర్లుగా ఎన్నికైన సందర్భంగా వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినట్లు శుక్రవారం వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా నాయకురాలు పాకాల రమాదేవి, పిన్నమనేని మాధవి, పూజారి జ్యోతి, గౌషియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

*కరకగూడెం,ప్రభాతవార్త*



మండల వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి వేడుకలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని భక్తులు వేకువ జామునే పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాలకు తరలి వెళ్లారు. మండలంలోని సమ్మక్క ,సారలమ్మ గట్టు, రాళ్ళ వాగు వద్ద పెద్దమ్మ తల్లి ఆలయం దీపాలు వెలిగించారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తి శ్రద్ధలతో అమ్మవార్ల దర్శనం కోసం ఆలయాల్లో భక్తులు బారులు తీరారు. ఆలయాల్లో కార్తీక దీపాలను వెలిగించి దేవదేవుడి నామాన్ని స్మరించుకుంటున్నారు. భక్తులతో కార్తీక శోభ సంతరించుకుంది .

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

*అశ్వాపురం, నవంబర్ 15, ప్రభాతవార్త.*



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఏడు లక్షల యా భై వేల రూపాయలు విలువైన చెక్కులను శుక్రవారం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, తెల్లం వీరభద్రం, గాదే వెంకటరెడ్డి, బచ్చు వెంకటరమణ, ఆవుల రవి, రాగం మల్లయ్య,చెంచల రాము, లంకమల్ల కొండలరావు, సా మకూరి వెంకన్న, బర్ల కిరణ్, పద్దం నరసింహారావు,గొల్లపల్లి నరేష్ కుమార్, మల్లికార్జునరావు, కొమ్ము ఈశ్వర్, ఖాదర్ బాబు, సబ్కా పిచ్చయ్య, ఉకే వెంకటేశ్వర్లు,కమ్మల వెంకన్న, విజయ్ వేముల, సోడా వెంకటేశ్వర్లు, తాటి రాంబాబు, తాటి శీను,గోన్ మల్లేష్ కలేటి వీరయ్య, కోలా శశికాంత్, కుంజ జాను,చింతల హరీష్ బాబు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఆరాధ్య దైవం బిర్సా ముండా

**ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు**

*కరకగూడెం, ప్రభాతవార్త*

భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా శుక్రవారం కరకగూడెం మండలంలోని అన్ని పంచాయతీలలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేశారు.అనంతరం ఆదివాసీ హక్కులు కోసం ప్రభుత్వాలు తీసుకొచ్చిన 1/70,పేసా,అటవీ హక్కుల చట్టాలపై స్థానిక గిరిజనులకు యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు,ఆదివాసి ప్రజాప్రతినిధులు నాయకులు మాట్లాడుతూ ..ఆదివాసీ,గిరిజన హక్కుల కోసం గర్జించిన గొంతుక, తెల్లదొరల నియంత నిరంకుశ పాలనపై తిరుగుబాటు జెండా ఎగరేసిన ధీరుడు ఆదివాసీ యోధుడు బిర్సా ముండా అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కుమార్ మాజీ ప్రజా ప్రతినిధులు, ఉకే రామనాథం, వార్డు సభ్యులు గోగ్గలి రవి పంచాయతీ కార్యదర్శులు స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

*పినపాక,ప్రభాతవార్త,నవంబర్ 15.*



బిర్సా ముండా జయంతిని మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యాలయలలో ప్రత్యేక అధికారుల,స్థానిక ప్రజల,మాజీ ప్రజా ప్రతినిధుల, నాయకులతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, ఆదివాసి ప్రజా ప్రతినిధులు నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ హక్కులు కోసం ప్రభుత్వాలు తీసుకొచ్చిన 1/70, పేసా, అటవీ హక్కుల చట్టాలపై స్థానిక గిరిజనులకు యువతకు అవగాహన కల్పించడం జరిగింది. ఆదివాసి మాజీ ప్రజా ప్రతినిధులు తోలేం కళ్యాణి,ఆదివాసి నాయకులు గోగ్గల రామకృష్ణ దోర, కొమరం శ్రీను, సారయ్య,నవీన్, ఎంపీడీఓ రామకృష్ణ, డిప్యూటీ తాసిల్దార్ సారయ్య,స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ అభివృద్ధిలో మీడియా పాత్ర ప్రశంసనీయం

### -ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో జీఎం ఆన్ ఆనంద్

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: సింగరేణి సంస్థ అభివృద్ధిలో మీడియా పాత్ర ప్రశంసనీయమని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. ఇల్లెందు వైసీవోఏ క్లబ్‌లో శుక్రవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో మీడియా నాలగవస్తంబంలాంటిదని అన్నారు. ప్రభుత్వ ప్రయివేటు రంగ సంస్థల ఏర్పాటులో, వాటి అభివృద్ధిలో మీడియా నేడు ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. ప్రభుత్వాల లోటుపాట్లతో పాటు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి నిష్పక్షపాతంగా తీసుకెల్లడంలో మీడియాదే కీలక పాత్ర అన్నారు. సింగరేణి సంస్థలో జరిగే ప్రతి కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కార్మికులకు, ప్రజలకు తెలియపరచడంతో పాటు సంస్థ పురోభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తప్పొప్పులను ఎప్పటికప్పుడు ప్రచురిస్తూ ప్రధాన భూమిక పోషిస్తుందని అన్నారు. సింగరేణి పుట్టినిల్లైన బొగ్గుట్టలో 41 ఏళ్ల క్రితం ఇక్కడే మొదట ట్రైనింగ్ చేశానని తిరిగి ఇదే ఇల్లెందులో పదవీ విరమణ పొందుతుండటం ఎంతో సతోషంగా ఉందన్నారు. జీఎంగా బాధ్యతలు చేపట్టిన సమయంలో ఏరియా మూతపడుతుందని భావించిన తరుణంలో కోయగూడెంలో వార్షకాలం వస్తే పూర్తిగా నీరునిండి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలుగుతుందన్న తరుణంలో వేసవికాలం నుంచే మోటార్లనే ఏర్పాటు చేసి ఉత్పత్తికి ఎటువంటి



ఆటంకం కలగకుండా లక్ష్యాన్ని చేరుకున్నామన్నారు. అంతే కాకుండా జేకే ఉపరితలగని మూతపడుతుందన్న వార్తలకు చెక్ పెట్టి ఈ ఆర్థిక సంవత్సరంలో దేశంలోనే 5స్టార్ ర్యాంక్‌ను సాధించగలిగామని అందుకు గర్వంగా ఉందన్నారు. అంతే కాకుండా ఇల్లెందు పూసపల్లి ఓసీ అనుమతులకు గ్రీన్ సిగ్నల్ రావడం వల్ల ఇల్లెందు ఏరియాకు మరో 15 సంవత్సరాల పాటు డోకాఉండదని స్పష్టం చేశారు. ఇల్లెందు ఏరియా నుంచి కార్మికులు ట్రాన్స్ ఫర్ అవుతున్న సమయంలో వాటిని నిలుపదల చేయడంతో పాటుగా కొత్తగా 50మందికి పైగా కార్మికులను ఇల్లెందు ఏరియాకు తీసుకొచ్చుకున్నామని పేర్కొన్నారు. ఇల్లెందు ఏరియా జీఎంగా బాధ్యతలు తీసుకున్న 17 నెలల కాలవ్యవధిలో సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకతతో పాటుగా లాభాల్లోను సింగరేణిలోనే అగ్రగామిగా నిలవడం జరిగిందన్నారు. సంస్థ లక్ష్యంతోపాటుగా జీఎంగా కార్మికుల శ్రేయస్సు, ఆరోగ్యం, వెల్ఫేర్ లోబాగంగా ఏరియాలో కార్మికులతో పాటుగా ప్రజలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. ఇల్లెందులోని కమ్యూనిటీ హాల్స్‌తో పాటుగా కోయగూడెం కమ్యూనిటీ హాల్‌ను ఆధునీకీకరించడం, 24 ఏరియా, జేకే గ్రౌండ్‌లలో వాకింగ్ ట్రాక్, లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు. జేకే కార్మికవాడలో తాగునీటి



సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేశామన్నారు. మీడియాకు సంస్థకు మంచి అనుబంధం ఉండాలని భవిష్యత్తులోనూ ఇదే తోడ్పాటును అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 30వ తేదీన పదవి విరమణ చేయనున్న జీఎం జాన్ ఆనంద్‌ను ప్రింట్ అండ్ మీడియా సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు కె.వెంకటేశ్వర్లు(కెవి), ఇల్లెందుల నాగేశ్వర్‌రావు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ ఇల్లెందు ఏరియాకు అనతి కాలంలోనే ఎన్నో గొప్ప కార్యక్రమాలను చేశారని ఇల్లెందు ప్రాంత కార్మికులు, ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారుల సంఘం అద్యక్షుడు శివప్రసాద్, డీజీఎం(పర్సనల్)జీవి.మోహన్‌రావు, పీవో కృష్ణమోహన్, గోవిందరావు, పర్సనల్ అధికారులు సాయిస్వరూప్, గొల్ల సుధాకర్, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎండి.నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం బ్రాంచి కార్యదర్శి భక్యా నాగేశ్వర్‌రావు, అధికారులు నాగరాజు, మహేశ్, నాగేశ్వర్‌రావు, ప్రెస్‌క్లబ్ బాధ్యులు నరేశ్, దస్రు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సిపిఎం మహాసభలను జయప్రదం చేయండి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఇల్లెందులో ఈ నెల 20,21వ తేదీల్లో జరుగు సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు ఏజె రమేశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఈ మేరకు సిపిఎం మహాసభల ఆహ్వాన సంఘాన్ని ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడిగా సిపిఎం రాష్ట్ర నేత పి.సోమయ్య, అధ్యక్షుడిగా సింగరేణి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు జుగల్ కిషోర్ ఖండేల్వాల్, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ నబితో పాటుగా పట్టణ ప్రముఖ డాక్టర్లు, లాయర్లు, విద్యా సంస్థల యజమానులు, వివిధ రంగాలకు చెందిన 167 మంది ప్రముఖులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సింగరేణి పుట్టినిల్లైన ఇల్లెందులో సిపిఎం మహాసభలు జరగడం ఇదే ప్రదమమన్నారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని తెలిపారు. జిల్లాలోని 23 మండలాల నుంచి వెయ్యికిపైగా పార్టీ శ్రేణులకు ఇల్లెందులో ఆతిథ్యమివ్వనున్నట్లు పేర్కొన్నారు. ఎర్రజెండాలను ఆదరించడం



ఇల్లెందుకు కొత్తేమి కాదని అన్నారు. ఇల్లెందు ప్రాంత మేథావులు, వ్యాపారులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఈ మహాసభలకు హార్థికంగా, ఆర్థికంగా తోడ్పాటునందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదారపు వెంకటేశ్వర్లు, అబ్దుల్ నభి, ఆలేటి కిరణ్, ఎస్కే ఖాదర్, బైబున్నీసా, వాసం రాము, సంధ్య, సుల్తానా పాల్గొన్నారు.

# సత్యనారాయణ వైఖరిని ఖండిస్తున్నాము

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: పద్మశాలి సంఘం నుంచి వేరుపడి ఎన్నికల సమయంలో పట్టణ పద్మశాలీ సంఘం పేరుతో గోచికొండ సత్యనారాయణ కులభోజనాలు ఏర్పాటు చేసి సంఘాన్ని ప్రకటించుకుని నేడు తమ సంఘం పేరుతో రిజిస్ట్రేషన్ పేరుతో ఉన్న లెటర్ ప్యాడ్‌ను ఉపయోగించుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఊసకోయల రాజేశ్‌రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఏర్పాటు చేసుకున్న సంఘం ముఖ్యనాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ పద్మశాలీ సంఘం వనసమారాధనను నిర్వహించే క్రమంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖను తమ లేటర్‌ప్యాడ్‌ను వినియోగిస్తూ ఆహ్వానంను అందించారని ఇది ఎంతవరకు సమంజసమని కులబాందవులు ఆలోచించాలని అన్నారు. జిల్లా రిజిస్ట్రేషన్ ఆఫ్ సొసైటీ ఖమ్మం వద్ద పట్టణ



పద్మశాలీ సంఘం ఇల్లెందుగా నమోదితమై (రిజిస్ట్రేషన్ నెం.7819/2001) అఖిల భారత పద్మశాలీ సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘానికి అనుబంధంగా నేటి వరకు కొనసాగుతున్నామన్నారు. పద్మశాలీ సంఘానికి ఎవరు సేవా చేసినా ఆహ్వానిస్తామని కానీ మా సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్‌ను గోచికొండ సత్యనారాయణ అధ్యక్షతన ఉన్న ఇల్లెందు పట్టణ పద్మశాలీ సంఘంకు ఉపయోగించుకోవడం శోచనీయమన్నారు. గోచికొండ సత్యనారాయణ తమ సంఘం రిజిస్ట్రేషన్ నెంను వినియోగంచుకున్న విషయాన్ని పై బాధ్యులకు తెలియపరిచామని ఈ విషయాన్ని పట్టణ కులబాంధవులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి గంగుల రఘుబాబు, గౌరవ అధ్యక్షుడు పెగుడ రఘురాములు, కోశాధికారి దేవులపల్లి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు మంచి కట్ల శ్రీనివాస్, మామిడి బిక్షపతి, కడగట్ల శ్రీనివాస్‌రావు, గడాదాసు నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ప్రయివేట్ టీచర్స్‌కు సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: బాలల దినోత్సవం సందర్భంగా ఎల్‌బి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ప్రయివేట్ టీచర్స్‌ను కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాంపాటి పృధ్వీ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రయివేట్ టీచర్స్‌కు అనుబవంతో పాటుగా చదువుతక్కువంటూ అగౌరవపరిచే విధంగా మాట్లాడటం సరికాదన్నారు. ప్రయివేటు విద్యాసంస్థలో పనిచేసే ఉపాధ్యాయులు అన్ని అర్హతలు అనుభవం ఉన్నప్పటికీ నిరుద్యోగ సమస్యతో చాలీ చాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నేడు ప్రయివేటు ఉపాధ్యాయుడిగా బోధించాలంటే ప్రయివటే విద్యాసంస్థల్లో అర్హత అనుభవం ఉన్న పోటీ పెరిగిపోయిందన్నారు. ఇటువంటి తరుణంలో ప్రయివేటు ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ జీవనం కనసాగిస్తున్న తరుణంలో వారిని అగౌరవ పరిచే విధంగా మాట్లాడటాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రయివేటు ఉపాధ్యాయుల ఓట్ల కోసం స్కూల్స్‌తిరిగి ఓట్లు వేయించుకుని నేడు విస్మరించడం సరికాదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ ఆధ్వర్యంలో సీఎం ఇంటిని ముట్టడిస్తామని అన్నారు.

## జీఎంగా జాన్ ఆనంద్ సేవలు చిరస్మరణీయం



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎంగా జాన్ ఆనంద్ అనతి కాలంలోనే ఇల్లెందు కార్మికులతో పాటుగా పట్టణ ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలను చేశారని ఆయన సేవలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు అన్నారు. శుక్రవారం జేకే సింగరేణి క్రీడామైదానంలో ఈనెల 30వ తేదీన పదవివిరమణ పొందుతున్న తరుణంలో జీఎం జాన్ ఆనంద్‌ను వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శాలువాల, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ క్రీడామైదానంలో ప్రజలకు కాలినడక, వ్యాయామంకోసం వాకింగ్ ట్రాక్‌ను, వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేశారన్నారు. అంతే కాకుండా సాయంత్రం సమయంలో ప్రజలకు ఇబ్బందులు ఎదురవ్వకుండా ఫ్లైడ్ లైట్లతో పాటుగా ఎటువంటి అసాంఘీక కార్యకలాపాలు చోటుచేసుకోకుండా సీసీ కెమోరాలను సైతం ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థులు యువత, పిల్లల కోసం పార్కును, బాస్కెట్ బాల్ కోర్టును ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఉత్పత్తి ఉత్పాదకతతో పాటుగా ప్రజల అవసరాలను గుర్తించి వాటిని వీలైనంత త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావడంలో జీఎం పాత్ర ఎంతో కీలకమైందన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఆ భగవంతుడి ఆశీస్సులతో జీవనం కొనసాగించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవి మోహన్‌రావు, డిప్యూటీ మేనేజర్ మహేశ్, మున్సిపాలిటీ మేనేజర్ అంకుశ్‌షావళి, దిండిగాల రాజేందర్, యస్.కే.జాని, ఎస్.రంగనాథ్, గడదాసు నాగేశ్వర్‌రావు, చాగర్ల సంతోష్, దంతాల ఆనంద్, సాంబ మహేశ్, పరుచూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ





**దమ్మపేట, ఏజెన్సీ ,నవంబర్ 15, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మహా అయ్యప్ప పడిపూజా కార్యక్రమం గురువారం రాత్రి మాజీ సొసైటీ చైర్మన్, రైతుబంధు సమితి మాజీ జిల్లా కన్వీనర్ రావు జోగేశ్వరరావు నివాసంలో ఘనంగా నిర్వహించారు. మహా పడిపూజ కార్యక్రమం సందర్భంగా అయ్యప్ప మాలదారులకు అల్పాహారం, మధ్యాహ్నం, భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పడిపూజ మండపాన్ని అత్యంత వైభవంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాలు పురస్కరించుకొని గురువారం ఉదయం అయ్యప్ప స్వామికి జోగే రాజేశ్వరరావు దంపతులు నరసింహ చారి గురుస్వామి ఆధ్వర్యంలో అభిషేక కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అభిషేక కార్యక్రమనికి చుట్టుపక్కల గ్రామాల నుంచి స్వాములు విచ్చేసి స్వామివారి అభిషేకాన్ని తిలకించారు. సాయంత్ర సమయంలో గురుస్వామి ఆధ్వర్యంలో జోగు బాబు దంపతులు దీపారాధన తో పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విగ్నేశ్వర స్వామితో పూజ కార్యక్రమాలున్ని ప్రారంభించి, కుమారస్వామి కనకదుర్గ, వెంకటేశ్వర స్వామి వారికి పూజ నిర్వహించారు, అయ్యప్ప మాలదారులు స్వామివారి గీతాలతో పాటు శరణు ఘోషతో ఆ ప్రాంతమంతా భక్తి పరవశంతో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్క గ్రామాలతో పాటు భారీ ఎత్తున ప్రజలు హాజరై స్వామివారి అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు ,మచ్చా నాగేశ్వరరావు అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం పూర్తయ్యేంత వరకు వేచి ఉండి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో అయ్యప్ప స్వామి, గణేశుడు, నరసింహస్వామి దేవతల వేషధారణతో కళాకారులు అలరించారు.ఆధ్యాంతం భక్తిశ్రద్ధలతో భక్తులు స్వామివారి పూజా కార్యక్రమాన్ని తిలకించారు. చివరగా గురుస్వాములు జ్యోతి ప్రజ్వాలను చేస్తూ ఒక్కో మెట్టు అయ్యప్ప మాలధార శరణు ఘోషతో జ్యోతి ప్రజ్వలన గావిస్తూ 18 మెట్లను వెలిగించి మండపం వద్ద అయ్యప్ప శోభను తీసుకొచ్చారు. మణికంఠునికి కర్పూర నీరజనాన్ని అర్పించారు. అనంతరం స్వాములతో పాటు భక్తులందరికి హారతి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాలను విచ్చేసిన గురుస్వాములకు రావు జోగేశ్వరరావు దంపతులు సత్కరించి వారికి తాంబూలం ఇచ్చి గౌరవించారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు , స్వాములకు విడివిడిగా స్టార్ ఏర్పాటు చేసి అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, మాలాదారులు, గ్రామ పెద్దలు ,గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మతతత్వ విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం



**దమ్మపేట, నవంబర్ 15 ప్రభాతవార్త:** కేంద్ర బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలు అవలంభిస్తూ నియంత పాలన సాగిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మొద్దులగూడెంలో సిపిఎం పార్టీ 9వ మండల మహాసభ పిల్లి నాయుడు, వాడె రత్తమ్మల అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముందుగా అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ ఒకే దేశం ఒకే భాష ఒకే ఎ న్నిక అని నియంత పోకడలకు పోతుందని బిజెపి అవలంభిస్తున్న విధానాలను ప్రతీ ఒక్కరూ వ్యతిరేకించాలని అన్నారు. రాష్ట్రంలో అహంకారంతో నియంతృత్వ పాలన చేసిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అని అనేక హామీలు ఇచ్చి అనేక అంశాల్లో విఫలమైందని ఆరోపించారు. మహిళలకు ఆర్‌టిసిలో ఉచిత ప్రయాణం తప్ప అన్నింట్లో విఫలమైందన్నారు. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మన పార్టీ ప్రజా పోరాటాలు నిర్వహించాలని, ప్రజల తరపున పనిచేయాలని వార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కెరపాటి పుల్లయ్య, దొడ్డ లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, పిల్లి నాయుడు, రావుల శోభన్‌బాబు, కొలికపోగు శ్రీనివాసరావు, నానారావు, కేశవరావు, చెన్నకేశవులు, యంగ్రాతి అప్పారావు, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## సర్కారు కొలువు సాధించిన గిరిజన యువతి అనూష



**దమ్మపేట, నవంబర్ 15 ప్రభాతవార్త:** గట్టుగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువతి నల్లబోతుల అనూష సర్కారు కొలువు సాధించింది. గ్రూప్-4 ఉద్యోగాల ఫలితాల్లో మంచి ప్రతిభను కనబర్చి జిల్లాలో గిరిజన కోపరేటివ్ సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు. మండలంలోని గట్టుగూడెం యుపిఎస్‌లో ప్రాథమిక విద్య, గంగారంలో హైస్కూల్ విద్య, నూజివీడు ట్రిబుల్‌ఐటిలో బిటెక్ సివిల్ ఇంజనీరింగ్ ఇలా ప్రభుత్వ బడులలో విద్య కొనసాగించి ఉద్యోగం సాధించడం పట్ల పలువురు అనూషను అభినందించారు. గ్రూప్-1 ఉద్యోగమే లక్ష్యంగా తన చదువుతూ ఇటీవల నిర్వహించిన గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు కూడా రాసి వాటి పలితాల కోసం ఎదురుచూస్తూ ముందుకు సాగుతున్నట్లు అనూష తెలిపారు. నాయకపోడు తెగ నుండి పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల ఆదివాసీ నాయకుపోడు సేవా సంఘం, ఉద్యోగులు అభినందించారు. కాగా అనూష తండ్రి చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తుండగా తల్లి సాధారణ గృహిణి.

## రామన్నగూడెంలో బిర్సాముండా జయంతి

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త:**



మండలంలోని రామన్నగూడెం గ్రామంలో శుక్రవారం భగవాన్ బిర్సా ముండా 150 జయంతిని నిర్వహించారు. పీసా గ్రామసభ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ అంశాలపై తీర్మానం చేశారు. మొక్కలు నాటారు. బిర్సా ముండా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీసా గ్రామ కమిటి వైస్ చైర్మన్ మడకం నాగేశ్వరావు, కార్యదర్శి మాడి సీతారాముడు, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, పాఠశాల హెచ్ఎం ప్రసాదరావు, అంగన్‌వాడీ టీచర్ సూజత, ఆశా కార్యకర్త మొడియం పోలమ్మ, గ్రామస్థులు కోర్స శ్రీను, ప్రసాద్, దుర్గారావు, అక్కమ్మ పాల్గొన్నారు.

## పేటలో మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు జేష్ట సత్యనారాయణ చౌదరి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అదే విధంగా స్థానిక అమ్మసేవా సదనంలోని వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాషా, బాలయ్య, శ్రీనివాసరావు, రాణాప్రసాద్, వసంతరావు, వెంకటేశ్వరావు, సింహాచలం, వెంకన్నబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అశ్వారావుపేట సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త:** నేడు అనగా శనివారం అశ్వారావుపేట 33/11కెవి సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మత్తులు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. కావున అశ్వారావుపేటలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకూ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## నేడు నాచారంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**దమ్మపేట, నవంబర్ 15 ప్రభాతవార్త:** దమ్మపేట మండల పరిధిలోని నాచారం పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తుల నేపథ్యంలో ఉదయం 9గంటల నుండి 11గంటల వరకూ నాచారం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కావున వినియోగదారులు గమనించాలని పేర్కొన్నారు.




# అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## అయ్యప్పస్వామి ఆలయంలో తుమ్మల జన్మదిన వేడుకలు

**దమ్మపేట రూరల్ ,నవంబర్ 15 ప్రభాతవార్త**



:...వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు శుక్రవారం స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఆత్మాకమిటి చైర్మన్ కె.వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మాలాధారణ స్వాములకు భిక్ష సమర్పించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేశారు.తుమ్మల నాగేశ్వరరావు గోత్రనామాలతో శ్రీ దుర్గా మాతా ఆలయంలో పూజలు జరిపించారు. గండుగులపల్లి లోని ఎం ఎల్ ఏ జారే ఆదినారాయణ సమక్షంలో వైభవంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవ రావు , యరగొర్ల రాధాకృష్ణ ,ఎర్రా వసంతరావు, పగడాల రాంబాబు , కాసాని ప్రసాద్ , నిమ్మగడ్డ త్రినాథ్ ,నాగేశ్వరరావు ,మధు ,కోటి , తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

**దమ్మపేట ,ఏజెన్సీ ,నవంబర్ 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాయుడుపేట రింగ్ సెంటర్లో వ్యవసాయ ,సహకార శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను నాయుడుపేట రింగ్ సెంటర్ లో దొడ్డ భాస్కరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి కేక్ కట్ చేసి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొచ్చు సత్యనారాయణ , దొడ్డ సత్యనారాయణ , బాల రామారావు, మాదాల నాగబాబు, చిన్న చంద్రావు, వాడపల్లి రాజు, కందుల చిన్న వెంకటేశ్వరరావు కందుకూరి సత్యం, రావు రఘు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప దేవాలయంలో పడిపూజ

**దమ్మపేట ఏజెన్సీ ,నవంబర్ 15 ప్రభాతవార్త :**



దమ్మపేట లోని అయ్యప్ప దేవాలయంలో శనివారం అయ్యప్ప పడి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి రామభద్రం తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ కేరళలోని అయ్యప్ప స్వామి దేవాలయం తెరిచిన సందర్భంగా శుక్రవారం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించడం జరిగిందని, శనివారం స్వామివారికి ఉదయం నుంచి అభిషేకాలతో పాటు సాయంత్రం పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములతో , అయ్యప్ప భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

## మాస్‌లైన్ ఆధ్వర్యంలో ఇళ్ళ స్థలాల ఆక్రమణ



**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త:** మండలంలోని వినాయకపురం శివారు ఎర్రగుంటపల్లిలో గత రెండు సంవత్సరాలుగా ఆ ప్రాంత గిరిజన ప్రజలు ఇళ్ళస్థలాల కోసం ఆందోళన చేస్తున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం 100 మంది గిరిజన ప్రజలు అక్కడ గల ప్రభుత్వ భూమిలో పాకల నిర్మాణం చేశారు. స్థానికంగా అనేక మంది నివాస స్థలాలు లేక ఒకే ఇంట్లో నాలుగు ఇండ్లు నిర్మాణం చేసుకొని జీవిస్తున్నారు. ఈ క్రమంలో గత బిఆర్ఎస్‌లో ఇళ్ళ స్థలాల కోసం స్థానిక గిరిజనులు ఆందోళన చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో గిరిజన పేదల ఇండ్ల స్థలాల కోసం సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో పాకల నిర్మాణం చేసుకున్నట్లు నాయకులు తెలిపారు.

# గ్రామ సభ తీర్మానాల ద్వారానే అభివృద్ధి

**కారేపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త**

గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు చేపట్టాలంటే తప్పనిసరిగా గ్రామసభ తీర్మానాల ఆమోదం ద్వారానే నిర్వహిస్తారని ఎంపీడీవో సురేందర్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ అన్నారు సింగరేణి మండలం లో భగవాన్ బిర్స ముండా 150వ జయంతి సందర్భంగా బుధవారం మాదారం బాజు మల్లయ్య గూడెంభాగ్యనగర్ తండా చీమలపాడు దుబ్బ తండగిద్దె వారిగూడెంమాణిక్యారంపేరుపల్లి గ్రామాల్లో పీసా చట్టం అటవీ హక్కుల చట్టం లపై గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛమైన భారతదేశం కోసం గ్రామ సభలో ప్రజల ద్వారా అధికారులు ప్రతిజ్ఞ చేయించారు . అనంతరం మాదారం గ్రామంలో జరిగిన గ్రామసభలో పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ మద్యపానం వల్ల వందలాది కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని దీని కనుగుణంగా మాదారం పంచాయతీలో బెల్ట్ షాపులు రద్దు చేయాలని కోరుతూ చేసిన తీర్మానం గ్రామసభ



ఆమోదించింది. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎంపీడీవో ఎంపీ ఓ లు మాట్లాడుతూగ్రామ సభ అనేది గ్రామం యొక్క ప్రాథమిక నిర్ణయాధికార సంస్థఅన్నారు. ఏదైనా మత్తు పదార్థాల అమ్మకం వినియోగాన్ని నియంత్రించడం పరిమితం చేయడం. వాటిపై గ్రామసభ నిర్ణయం తీసుకోవచ్చని తెలిపారు. పెసా చట్టం ప్రకారం, గ్రామసభ నిర్ణయాలను అమలు చేయడానికి అనుసరించడానికి చట్టబద్ధంగా కట్టుబడి ఉంటాయన్నారు. పంచాయతీలు షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమి ఆక్రమణను నిరోధించడానికి షెడ్యూల్డ్ తెగలకు చెందిన అక్రమంగా ఆక్రమించబడిన ఏదైనా భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగాఏజెన్సీ ప్రాంతాల్లో సంప్రదాయాలు, ఆచారాలు, సాంస్క ృతిక గుర్తింపు, సమాజ వనరులు ప్రజల మధ్య వివాదాలను పరిష్కరించే సంప్రదాయ మార్గాలను రక్షించడం సంరక్షించడం పంచాయతీల బాధ్యత అన్నారు .గ్రామంలోని భూమి, నీరు అడవులతో సహా సహజ వనరులను రక్షించడంతోపాటు సంప్రదాయాలకు రాజ్యాంగంలోని నిబంధనలకు అనుగుణంగాఅమలులో ఉన్న ఇతర సంబంధిత చట్టాలకు అనుగుణంగా నిర్వహిస్తారన్నారు. అమలులో ఉన్న ఏదైనా చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇవ్వబడే ల కేటాయించబడే ఇతర అధికారాలు విధులను అమలు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వాసం విజయ్ కుమార్ అంగన్వాడీ టీచర్లు టి అనంతమ్మ జమీలా బేగం సమత అనురాధ గ్రామస్తులు టి రామ్మూర్తి గుర్రం నరసయ్య కె లక్ష్మీనారాయణ వడ్డె పుల్లయ్య రవి మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు

# ఓం నమశ్శివాయ హరహర మహాదేవ, శంభోశంకర

## భక్తులతో పోటెత్తిన దేవాలయాలు

**వైరా, నవంబర్15,ప్రభాతవార్త:**

వైరాలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు శివాలయాల్లో కిటకిటలాడారు. వైరా పట్టణం , మండలంలోని అన్ని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైరాలోని పూర్వ పాత శివాలయం, శ్రీకోదండ రామస్వామి దేవాలయం, శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం, స్నానాల లక్ష్మీపురం, శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం, సాయినగర్‌లో ఉన్న శ్రీషిరిడి సాయి మందిరం



శివసాయి శక్తి పీఠం పల్లిపాడు శివాలయంలో భక్తులు తెల్లవారుజామున నాలుగు గంటల సమయం నుండే ఆలయాల్లో బారులు తీరారు. పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు స్వామి వారికి అభిషేకాలే తేనె ఆవుపాలు విభూది పళ్ళరసాలు కొబ్బరి నీళ్ళు పువ్వులు తదితర ద్రవ్యాలతో వైభవపేతంగా అభిషేకాలు నిర్వహించారు. దీంతో ఆలయాలన్ని ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభోశంకర నామస్మరణతో దేవాలయాలు మారుమ్రోగాయి. కార్తీక పౌర్ణమి రోజున నూనె దీపాలు వెలిగించే సాంప్రదాయం



ఉండటంతో మట్టి ప్రమిదలు పాటు నూలు వొత్తులు నూనెలు, ఉసిరికాయలు అరటి బూదేలు పూజా ద్రవ్యాలతో దీపాలు వెలిగించారు. ఆలయాల్లో భక్తుల రాక కోసం



సకల ఏర్పాట్లు చేశారు. పూర్వ పాత శివాలయంలో వందల సంఖనయలో భక్తులు దర్శించుకుంటారని కనుక రద్దీ తొక్కి ఇస్లాట జరగకుండా ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు. శ్రీకేతముక్కల సురేష్‌శర్మ ఆశిష్ పాండే ఆధ్వర్యంలో అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి తెల్లవారుజామునే స్నానాలు ఆచరించి దీపాలు వెలిగించారు. శివాలయాల్లో ఈ పౌర్ణమి రోజున ఏకాదశి రుద్రాభిషేకం వైభవపేతంగా జరిగింది. మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ఏకాదశి రుద్రాభిషేకాలు చేయించినట్లయితే కోటి జన్మల



పుణ్యఫలం ప్రాప్తిస్తుందని భక్తుల విశ్వాసం రుద్రాభిషేకం శివుడికి ఎంతో ఇష్టం కనుక 11 సార్లు రుద్ర చమకం శివనామస్మరణతో అభిషేకం నిర్వహించారు. కార్తీక పౌర్ణమి రోజున వెలిగించే దీపాలకు ప్రత్యేకత ఉంఉంది. భక్తులు పూర్వ శివాలయంలో పెద్ద సంఖ్యలో పాల్గొని 365 వొత్తులతో పెద్ద దీపాన్ని వెలిగించారు. ఏడాదిలో ప్రతిరోజు దీపాన్ని వెలిగించినంత పుణ్యం లభిస్తందని నమ్మకంతో భక్తులు ఈ సంఖ్యను పాటిస్తారు. కార్తీక పౌర్ణమి రోజున శివాలయాలు అధికంగా సందర్శిస్తారు. వైష్ణవ సంబంధ ఆలయాలను కూడా భక్తులు దర్శించారు. కార్తీక పౌర్ణమి నాడు అత్యధికంగా శివుని పూజించే సాంప్రదాయం ఉన్న విష్ణు ఆలయాలకు కూడా సందిగా ఉంటాయి. మహా ప్రళయం నుంచి లోకాన్ని కాపాడేందుకు మహావిష్ణువు మత్స్య అవతారం ఎత్తింది. ఈ రోజునే అని భక్తులు భావిస్తారు. కనుక విష్ణువుని ఆరాధిస్తారు. కార్తీక పౌర్ణమి రోజున దివ్య ముహూర్తంగా భావించి పాటిస్తారు. అనంతరం ఆలయాల్లో భక్తులు శివుని సందర్శించుకొని ధూపదీప నైవేద్యాలు అందించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.

# వైరా బస్టాండ్‌లో ఆర్‌టిసి క్యాంటీన్‌ను ప్రారంభించిన మధిర డిఎం శంకర్‌రావు

**వైరా, నవంబర్15,ప్రభాతవార్త:**

వైరా ఆర్‌టిసి బస్టాండ్ నందు ఆర్‌టిసి క్యాంటీన్‌ను శుక్రవారం మధిర డిఎం దాసరి శంకర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎం శంకర్‌రావు మాట్లాడుతూ బస్టాండ్‌క్యాంటీన్ నందు ప్రయాణీకులకు రుచికరమైన ఆహార పదార్థాలను అందించడం జరుగుతుందని ప్రయానీకులు ఆర్‌టిసి క్యాంటీన్‌ను సద్వినియోగం చేసుకోవాలని



అనాననరు. అనంతరం క్యాంటీన్ కాంట్రాక్టర్ దొంతెబోయిన చింతయ్య మాట్లాడుతూ ప్రజలకు నాణనయతతో కూడిన టిఫెన్, మధ్యాహ్నం పూట భోజనం, సాయంత్రం పూట టిఫిన్, భోజనం క్యాంటీన్‌లో ఉంటాయని తెలిపారు. ఈ క్యాంటీన్ ప్రారంభోతనసవం కార్యక్రమంలో దొంతెబోయిన గోపి, దొంతెబోయిన నరేష్, ఆర్‌టిసి ఎస్ఎం నాగేశ్వరరావు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## శివాలయంలో ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు



**కారేపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త**

కార్తీక పౌర్ణమి సందర్భంగా సింగరేణి మండలం గేటు కారేపల్లి సమీపంలో గల శివాలయం యందు వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ దంపతులు కుటుంబ సభ్యులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు ముందుగా దేవాదాయ శాఖ తరపున పర్సా ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, పరస సనత్ కుమార్ దేవాదాయ శాఖ సిబ్బంది పగడాల మోహనకృష్ణ పూజారి వలివేటి సురేంద్ర శర్మ పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు శివునికి పంచామృతవతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా శివుడు ప్రజలందరినీ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండే విధంగా దీవించాలని కోరుకున్నానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను ట్రస్ట్ చైర్మన్, ఆలయ సిబ్బంది శాలువాలతో సన్మానించినారు. అనంతరం శివాలయం పక్కనే ఉన్నటువంటి అయ్యప్ప స్వాముల పీఠం వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, పెద్ద బోయిన ఉమా శంకర్, మేదర టోని, రాజ, ధారావత్ వినోద్, మల్లెల నాగేశ్వరరావు, బాణోతు సంతోష్, కడియాల సుధాకర్, గూగులోతు నాగవేణి, గూగుల్ భీముడు, హీరోలాల్, షఫీ, తొగర శ్రీను, గేట్ కారే పల్లి గ్రామస్తులు చెరుకూరి వెంకటేశ్వర్లు, గుడిపూడి నరసయ్య, జక్కుల కుమార్, నూకల రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**కారేపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త**

శివాలయం కు వెళ్లే రహదారి మార్గం అధ్వాన్నంగా ఉందని బీటీ రహదారి ఏర్పాటు చేయాలని విద్యుత్తు బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ నేతలు శుక్రవారం వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ వినతి పత్రం అందజేశారు స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే రహదారికి సంబంధించి ప్రతిపాదనలు తయారుచేసి పంపాలని ఉన్నత అధికారులను ఆదేశించారు అదేవిధంగా గేట్ కారేపల్లి కమలాపురం మీదుగా ఇల్లందు వరకు బస్సు సౌకర్యం కల్పించాలని స్థానికులు అడగగా వారం రోజుల్లో బస్సు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పర్సా ట్రస్ట్ చైర్మన్ నర్సా పట్టాభి రామారావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఇమ్మడి తిరుపతిరావు అడ్డగోడ ఐలయ్య, పెద్ద బోయిన ఉమా శంకర్, మేదర టోని, రాజ, ధారావత్ వినోద్, మల్లెల నాగేశ్వరరావు, బాణోతు సంతోష్, కడియాల సుధాకర్, గూగులోతు నాగవేణి, గూగుల్ భీముడు, హీరోలాల్, షఫీ, తొగర శ్రీను, గేట్ కారే పల్లి గ్రామస్తులు చెరుకూరి వెంకటేశ్వర్లు, గుడిపూడి నరసయ్య, జక్కుల కుమార్, నూకల రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విజన్ ఉన్న నాయకుడు మంత్రి తుమ్మల

*సత్తుపల్లి నవంబర్ 15 ప్రభాత వార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు భవిష్యత్ తరాలకు ముందుచూపుగా విజన్ ఉన్న నాయకుడని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లు అన్నారు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అభిమానుల ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే దంపతులుకేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీ లోని 200 మందికార్మికులకు నిత్యవసర సరుకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంపిణీ చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూఉమ్మడి ఖమ్మం జిల్లాలో తుమ్మల నాగేశ్వరరావు తన 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఆనాడు మాజీ ముఖ్యమంత్రిస్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి పాలనలో ప్రధానమైన మంత్రి పదవులు చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎన్నో ప్రజాఅభివృద్ధి కార్యక్రమాలు చేసి విజన్ ఉన్న నాయకుడిగా జిల్లా అభివృద్ధి ప్రదాతగా పేరు పొందాడని సందర్భంగా వారు గుర్తు చేశారు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు రైతాంగానికి వర ప్రధాయి నీ అయినా సీతారామ ప్రాజెక్టు



రూపకల్ప చేసి దాని పనులు ముందుకు తీసుకెళ్లడంలో మంత్రి తుమ్మల ముఖ్య భూమిక పోషించా రాని ఈసందర్భంగా ఎమ్మెల్యే దంపతులు గుర్తు చేశారు నియోజకవర్గాన్ని ఆనాటి పెద్దలు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని వారికి దీటుగా నేడు మంత్రి తుమ్మల నాగేశ్వరావు జిల్లాలో ఎన్నోఅభివృద్ధి పనులుచేసి ముందు తరాలకు విజన్ ఉన్న నాయకుడిగా పేరు పొందారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లు అన్నారు నియోజకవర్గంలో పైన తెలిపిన ముగ్గురు ముఖ్యమంత్రుల ప్రభుత్వంలో కీలకమైన శాఖలు చేసి ఆ శాఖలకే వన్నె తెచ్చి మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు అన్నారు అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంలో జిల్లా మంత్రులైన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల సహాయ సహకారాలతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసి నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తా మనీ వారన్నారు ఈ కార్యక్రమంలో సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు భాగం నీరజ చౌదరి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్స తోట సుజల రాణి కౌన్సిలర్లు కంటే నాగలక్ష్మి మందపాటి పద్మావతి జ్యోతి సొసైటీ ఉపాధ్యక్షులు గాది చెన్నారావు సత్తుపల్లి ఏం షురు మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు దొడ్డ శ్రీనివాసరావు కమల్ పాషాచల్లగుల్ల నరసింహారావు వెల్ది జగన్మోహన్రావు ఫైజుద్దీన్ రాసూరు గంగరాజు జంగా శ్రీనివాస్ రెడ్డి పింగళి శామ్యూల్ ఉడత నేన అప్పారావు చలసాని సాంబశివరావు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరైన వారిలో ఉన్నారు కాంగ్రెస్ లో చేరిన సత్తుపల్లి సొసైటీ అధ్యక్షుడు సత్తుపల్లి సొసైటీ అధ్యక్షుడు జిల్లా డి సిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాల కు మెచ్చి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ల ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు త్వరలో మరి కొంతమందితో స్థానికఎమ్మెల్యే ఆధ్వర్యంలోరాష్ట్ర మంత్రి బు హు తుమ్మల నాగేశ్వరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సొసైటీ అధ్యక్షులు చల్లగుల్ల కృష్ణయ్య తెలిపారు

# అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు

*సత్తుపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త*

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టరు మట్ట దయానందు విజయ్ కుమార్లు అన్నారు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి ఎంషురు పెనుపెల్లి మండలాలకు చెందిన 72 మంది కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 20 లక్షల 95 వేల ఐదువందల రూపాయల విలువైన చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకి ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేయడం జరిగింది సత్తుపల్లి మండలానికి చెందిన 27 మందికి రూ ఎనిమిది లక్షల 46,500 రూపాయలు పెనుబల్లి మండలానికి చెందిన 24 మందికి ఆరు లక్షల 60,500 రూపాయలు ఎంసూరు మండలం లో 21 మందికి ఐదు లక్షల 88 వేల 500 రూపాయలు చొప్పున ఎమ్మెల్యే అందజేయడం



జరిగింది అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యా రంగానికి పెద్దఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని వారన్నారురాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రాష్ట్రంలోనే ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలన్నీ ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రభుత్వం దశలవారీగా అమలుచేసి తీరుతామని ఈ సందర్భంగా వారు అన్నారు ప్రజల మెచ్చే విధంగా రాష్ట్రంలో పారదర్శకమైన పాలన కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని దీనిలో భాగంగా రాష్ట్రంలో ప్రభుత్వం ప్రయోగాత్మంగా ప్రవేశపెట్టిన కుటుంబ సమగ్ర సర్వే పూర్తయిన తర్వాత రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టరాగమయి దయానందులు అన్నారు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులని గెలిపించుకొని ఆయా గ్రామాల్లో అభివృద్ధికి దోహదపడాలని ఈ సందర్భంగా కార్యకర్తలను నాయకులను వారు కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోటసుజలా రాణి సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు భాగం నీరజ చౌదరి సొసైటీ ఉపాధ్యక్షులు గాదే చెన్నారావు మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు దొడ్డ శ్రీనివాసరావు కమల్ పాషా వెల్ది జగన్ మోహన్ రావు ఫైజుద్దీన్ జంగా శ్రీనివాస్ రెడ్డి రాచూరు గంగరాజు పసుమర్తి చందద్రావు లబ్ధిదారులతోపాటునియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు

## ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు

*పెనుబల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను శుక్రవారం వియం. బంజర్ ఆర్కె. ఫంక్షన్ హాల్లో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, కల్లూరు మండల నాయకులు పసుమర్తి చందర్రావు, పంది వెంకటేశ్వర్లు, సూర్యదేవర రవి, కీసర శ్రీనివాసరెడ్డి, మోరంపూడి బాబూరావు, రాజబోయిన కోటేశ్వరరావు, మిట్టపల్లి కిరణ్కుమార్, గోదా



చెన్నారావు, వంగా నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



*సత్తుపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చైర్మన ఆనంద్ బాబుకేక్ కట్ చేసి మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచి పెట్టారు మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే గాక ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆయన ఎన్నో పదవులు అలంకరించి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నో పనులు చేసి ప్రజల గుండెల్లో ముద్ర వేసుకున్నారని ఈ సందర్భంగా ఆనంద్ బాబు అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట అప్పారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు తో పాటు మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు మార్కెట్ కమిటీ సిబ్బంది పలువురు హాజరైన వారిలో ఉన్నారు

## జై భవాని హార్డ్వేర్ షాపు ప్రారంభించిన ఎమ్మెల్యే

*సత్తుపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త*

సత్తుపల్లి పట్టణంలోని ప్రధాన రోడ్లో రాజస్థాన్ కుచెందిన వారు ఏర్పాటు చేసిన జై భవాని హార్డ్వేర్ ప్లైవుడ్ అండ్ గ్లాస్ నూతన షాపును ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానందు విజయ్ కుమార్ లు శుక్రవారం ప్రారంభించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ రాజస్థానా రాష్ట్రానికి చెందినవారు ఈ ప్రాంతంలో అందరితో కలిసి మెలిసి ఉంటూ వారు వ్యాపారాలు అభివృద్ధి చేసుకుంటూ మన సాంప్రదాయాలతో ఉంటూ వస్తున్న వీరు వ్యాపారాలు మంచిగా దిన దినాభి వృద్ధి చెందుతూ అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే దంపతులు ఆకాంక్షించారు కార్యక్రమంలో రాజస్థాన్ చెందిన షాపు యజమానులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

*సత్తుపల్లి నవంబర్ 15 ప్రభాతవా ర్త*

సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని దేయంతో కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు ఆదేశాల మేరకు సత్తుపల్లి మండలం కిష్టారం ఓపెన్ కాస్ట్ పరిధిలోని అంబేద్కర్ నగర్లో శుక్రవారం సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరానికి కిష్టారం ఓసి ప్రాజెక్టు అధికారి ఎంఎ నరసింహారావు హాజరై ప్రారంభించగా శిబిరానికి సింగరేణి డిస్పెన్సరీ వైద్యాధికారి డాక్టర్ శిరీష వారి సిబ్బంది హాజరై శిబిరానికి వచ్చినరోగులను పరీక్షించి వారికి కావలసిన మందులను ఉచితంగా అందజేయడం జరిగింది కార్యక్రమానికి చుట్టుపక్క గ్రామా లకు చెందినవారు 60 మంది వరకు హాజరై పరీక్షలు చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ యం వి రమణ వెల్ఫేర్ అధికారి సందీప్ కుమార్ యూనియన్ నాయకులు కిషోర్ (ఏఐటీయూసీ) బాలాజీ (ఐ ఎన్ టి యు సి) గ్రామానికి చెందిన పాలకుర్తి రాజు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మట్టా దయానంద్

*కల్లూరు, నవంబర్ 15, ప్రభాతవార్త*

కప్పలబంధం గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల అందచేత



*నేలకొండపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:*

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని రాజేశ్వరపురం గ్రామం నందు జరుగుతున్న ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన ముగింపు రోజైన శుక్రవారం ఎద్దుల విజేతలకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి నగదు బహుతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, గ్రామ పెద్దలు దండా ప్రవీణ్, దండా సత్యనారాయణ, తన్నీరు కృష్ణమూర్తి, ఎర్రబోయిన నర్సయ్య, దండా రంగయ్య, రాసాల కనకయ్య, ఇస్లావత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఓంకారంను అలంకరించిన మహిళలు



*నేలకొండపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:*

కార్తీక పౌర్ణమి పర్వదినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి లోని శ్రీకోనేరు ఆంజనేయస్వామి దేవాలయం నందు జరుగనున్న దీపోత్సవం కార్యక్రమంను పురస్కరించుకుని స్దానిక ఆర్యవైశ్య సంఘంకు చెందిన మహిళలు అత్యంత భక్తిశ్రద్దలతో ఓంకారం చిత్రంను పూలు, ప్రమిదలతో అందంగా అంకరించారు. అనంతరం దీప ప్రమిదల జ్యోతులను వారు వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు రేగూరి వాసవి, కొత్తా భవాని, యర్రా సరస్వతి, కొత్తా కరుణ, తెల్లాకుల జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మల్లవరం యువకుడికి గ్రూప్ 4 ఉద్యోగం

*తల్లాడ, నవంబర్ 15, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం గురువారం రాత్రి ప్రకటించిన గ్రూప్ 4 ఫలితాలలో మల్లవరంకు చెందిన షేక్ అర్షద్‌కు ఉద్యోగం లభించింది. రాష్ట్ర స్థాయిలో 1084 ర్యాంక్ సాధించాడు. అర్షద్ తండ్రి షేక్ ఫకీర్ అహ్మద్ జైళ్ళ శాఖలో 25 సంవత్సరాల పాటు జైలర్‌గా ఉద్యోగం చేసి ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా ఆయన పెద్ద కుమారుడు షేక్ ఇర్షాద్ కల్లూరు పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తుండగా మూడవ కుమారుడు ఖాలీబ్ డిసిసిబి బ్యాంక్‌లో స్టాఫ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. రెండవ కుమారుడు అర్షద్ గ్రూప్ 4 ఫలితాలలో ఉద్యోగం సాధించడంతో ఒకే కుటుంబంలో నలుగురికి ఉద్యోగాలు రావడం తండ్రి ఇటీవల మృతిచెందడంతో కుటుంబంలో ఒక వైపు సంతోషం, మరో వైపు బాధకూడా ఉంది. తండ్రి బ్రతికుండగానే ఫలితాలు రాగా తన కుటుంబంలో నలుగురికి ఉద్యోగాలు వచ్చాయని ఆనందంలో ఉండగా ప్రభుత్వం పదిహేను నెలల పాటు ఫలితాలు నిలిపి వేయడంతో కుమారుడికి ఉద్యోగం రాగా,తండ్రి మరణించడం జరిగింది. ఏది ఏమైనా ఆ కుటుంబం మండలానికి ఆదర్శంగా నిలవగా పలువురు ఆ కుటుంబాన్ని అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా అర్షద్ మాట్లాడుతూ తన తండ్రి జీవించి ఉన్నట్లైతే ఎంతో సంతోషించే వారని వాపోయాడు.

## ధాన్యం కేంద్రాలను పరిశీలించిన ఆర్డిఓ.

*తల్లాడ, నవంబర్ 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అంజనాపురం, తెలగారం, మిట్టపల్లి, నూతనకల్ లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్డిఓ తనిఖీ చేశారు. రైతులు ధాన్యాన్ని 16 శాతం తేమ ఉండాలని, అత్యాశతో కోసిన వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావద్దని కోరారు. రైతులకు ధాన్యం సంచుల కొరత ఉంటే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని వెంటనే తాను డిఎస్ఓ, డిఎంలకు చెప్పి కొరత లేకుండా చూస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, మీర్జా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్వాలాతోరణం.. కిక్కిరిసిన గణపేశ్వరాలయం



*కూసుమంచి, నవంబర్ 15 (ప్రభాతవార్త) :*

కూసుమంచి శివాలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని తెల్లవారుజామునుంచి భక్తులు బారులు తీరారు. పరమశివునికి ప్రత్యేక



అభిషేకాలు నిర్వహించి,దీపాలు వెలిగించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఆటంకం ఏర్పడకుండా ఆలయ ధర్మకర్తల మండలి తరఫున ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పునర్‌నిర్మాణ కర్త



రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ ప్రతాప్‌రెడ్డి కుటుంబ సమేతంగా పరమశివున్ని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయప్రాంగణంలో సాయంత్రం జ్వాలా తోరణం కార్యక్రమం నిర్వహించారు. ఈ జ్వాలా తోరణం కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తరించారు. దీంతో శివాలయం పరిసరాలు శివనామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమం ఆలయ అర్చకుడు శేషగిరిశర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో శ్రీకాంత్, సిబ్బంది విజయలక్ష్మి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ముగిసిన నైపుణ్య శిక్షణ



*కూసుమంచి, నవంబర్ 15 (ప్రభాతవార్త) :*

పాలేరు మత్స్యపరిశోధన స్థానంలో పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో, ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన వారి ఆర్థిక సహకారంతో నేషనల్ ఆగ్రో ఫౌండేషన్, ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ వారి సౌజన్యంతో 'ఫిషరీస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ గవర్నింగ్ బాడీ సభ్యులకు మూడు రోజులుగా శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ శుక్రవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ నెలరోజులు నిర్వహించాల్సిన ఈ కార్యక్రమాన్ని పట్టుదల, కృషి, నిబద్ధతతో మూడు రోజుల్లోనే రైతులకు సంపూర్తిగా తర్ఫీదు ఇచ్చామన్నారు. చేపల పెంపకంలో వాడే వివిధ రసాయన పదార్థాల లాభనష్టాల గురించి రైతులకు సంక్షిప్తంగా వివరించారు. మత్స్యరైతులు శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణకు ముఖ్య అతిథిగా వచ్చిన ఎం శివప్రసాద్, జిల్లా మత్స్యశాఖ అధికారి మాట్లాడుతూ తెలంగాణ మత్స్యకారులు చేపల పెంపకంతో పాటు చేపల విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్ మీద కూడా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రత్యేక అతిథిగా ప్రొఫెసర్, స్కూల్ ఆఫ్ ఫిజరీస్ సెంచురియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఆర్ సీతాపూర్, పరకలముండి, గజపతి జిల్లా, ఒడిస్సా నుంచి విచ్చేసిన డాక్టర్ జి విద్యాసాగర్‌రెడ్డి మాట్లాడుతూ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని ఆక్వాహబ్‌గా చేయడంలో సహకరించాలని తెలిపారు. అనంతరం బీ రవీందర్, ఎస్ నాగరాజు మాట్లాడుతూ చేపల వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చేపలకు వచ్చే వ్యాధుల గురించి, నివారణ చర్యలకోసం కేంద్రప్రభుత్వం సహకారంతో ఎన్‌బీఎఫ్‌జీఆర్, నాస్పాడ్ సంయుక్తంగా ప్రవేశపెట్టిన 'రిపోర్ట్ ఫిష్ డిసీజెస్ యాప్' గురించి మత్స్యకారులకు సవివరంగా వివరించారు. అనంతరం శిక్షణ పొందిన మత్స్యకారులందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*కూసుమంచి, నవంబర్ 15 (ప్రభాతవార్త) :*

పాలేరు 33/11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ బీ తావుర్యా ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని పాలేరు, నాయకన్‌గూడెం, హట్యాతండ, వాల్యాతండ, మల్లాయిగూడెం, జుజ్జులరావుపేట, భోజ్యాతండా గ్రామాలలో మరమ్మతుల కారణంగా సరఫరాకు ఉదయం 9గంటలనుంచి 11గంటల వరకు సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కొనసాగుతున్న ఇంటింటి సర్వే..

*కూసుమంచి, నవంబర్ 15 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలవ్యాప్తంగా సమగ్ర ఇంటింటి సర్వే సమగ్రంగా జరుగుతున్నట్లు ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన సర్వే వివరాలు ఎంపీడీవో ఓ ప్రకటనలో ప్రకటించారు. శుక్రవారం 1346 కుటుంబాలను సిబ్బంది సర్వే చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రజలు ఎన్యూమరేటర్లకు సహరించాలని కోరారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 20836 కుటుంబాలకు 9104కుటుంబాల వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

## సైబర్ నేరగాళ్ళ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

*నేలకొండపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:*



ప్రస్తుత తరుణంలో సైబర్ నేరగాళ్ళ పట్ల ప్రజలు అప్రమత్తతతో జాగ్రత్తగా ఉండాలని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ శుక్రవారం స్దానిక విలేకరులకు వెల్లడించారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని ఆయన చెప్పారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతా వంటి వివరాలు, ఓటిపిలు వంటివి ఎట్టి పరిస్దితులలోను ఎవ్వరికి షేర్ చేయకూడదని ఆయన చెప్పారు. సైబర్ నేరగాళ్ళ నుంచి వచ్చే కాల్స్, మెజేజ్‌లకు ఎట్టి పరిస్దితులలోను స్పందించకూడదని ఆయన చెప్పారు. అపరిచిత వ్యక్తులను నమ్మి ఆన్‌లైన్‌లో డబ్బులు పంపించడం చేయరాదని ఆయన తెలిపారు.

## రాజేశ్వరపురం ప్రజలకు మంచినీటి ట్యాంక్ వితరణ



*నేలకొండపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:*

రాజేశ్వరపురం గ్రామంకు చెందిన స్వర్గీయ దండా చిన్న పుల్లయ్య జ్ఞాపకార్ధం వారి మనుమడు దండా ప్రవీణ్ వితరణతో గ్రామ ప్రజల త్రాగునీటి అవసరాల కోసం ఇచ్చిన మంచినీటి ట్యాంకర్‌ను శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి గ్రామ ప్రజలకు అందచేసారు. ఈ కార్యక్రమంలో దాత దండా ప్రవీణ్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, గ్రామ పెద్దలు దండా సత్యనారాయణ, తన్నీరు కృష్ణమూర్తి, ఎర్రబోయిన నర్సయ్య, దండా రంగయ్య, రాసాల కనకయ్య, ఇస్లావత్ బాలాజీ పాల్గొన్నారు.

## భూలక్ష్మి మృతికి సాబీర్‌పాషా సంతాపం

*కొత్తగూడెం అర్బన్, నవంబర్ 15 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని గంగాహుస్సేన్ బస్తీలో ఉన్న తాండ్ర భూలక్ష్మి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు., ఆయన వెంట నయీం ఖురేషి, వార్డు కౌన్సిలర్ బోయిన విజయ్‌కుమార్‌లు ఉన్నారు.

# చెరువు హద్దులు చెప్పేదెవరు ?

**బఫర్ జోన్ల నిర్ధారణకు ప్రమాణమేది**

**సర్వేలెన్ని జరిగినా మార్కింగులుండవా**

**ఇరిగేషన్ కి మళ్ళీ సర్వేలు తప్పవా**


**ఆ మాజీ ఆర్డిఓ తప్పులో కాలేశారా**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

నీటిపారుదల చెరువులకు ఆనుకుని ఉన్న ఏ పట్టాభూమికైనా..,ఇరిగేషన్ చట్టంలో అనేక నిబంధలను పొందుపరిచిన విషయం తెలిసిందే. చిన్నతరహా తటాకాలు మొదలుకుని పెద్ద నదుల దాకా "బఫర్‌జోన్ల" పరిమితులను విధించారు. చెరువుశిఖం వేరు..,బఫర్‌జోన్ వేరు. శిఖమంటే, ఏదైతే చెరువు కోసం కేటాయింపబడిన మొత్తం విస్తీర్ణమున్నదో.., వర్షాలు సరిగా లేని సమయంలో ఆ రిజర్వాయర్ అంతా నిండకుండా..,ఎంతోకొంత లోతట్టు ఖళీగా ఉన్న ప్రాంతాన్ని శిఖమని పిలుస్తారు. అంటే అది పూర్తిగా ఆ చెరువు విస్తీర్ణంలోదేనన్నమాట. ఐతే "బఫర్ జోన్" కి..,ఆ చెరువుకు నిర్దేశించిన భూవిస్తీర్ణపు అంచునుంచి ఇటువైపుగా ఒకవేళ ప్రైవేటు భూములున్నా కూడా అందులోనుంచి కొంత ప్రాంతాన్ని రిజర్వ్ చేసి ఉంచుతారు. ఇంకా పూర్తిగా అర్ధం అవ్వాలంటే ఉదాహరణకు అశ్వారావుపేట నడిబొడ్డున ఉన్న దొంతికుంట చెరువునే గమనిద్దాం. ఇది సర్వే నెంబర్: 1349లో 23.38 ఎకరాల విస్తీర్ణం దీనికి అధికారికంగా కేటాయింపబడింది. ఈచెరువుకి దక్షిణ దిక్కుగా 1333, 1334 సర్వే నెంబర్లలో కొంత పట్టాభూమి ఉన్నది. ఇందులో సదరు యజమానులు ఏదేని నిర్మాణాలు చేపట్టాలన్నా..,ఇక్కడ బఫర్ జోన్‌ని వదిలేయాలి. ఇది చిన్న చెరువుకాబట్టి ఈ చెరువు అంచునుంచి బయటికి (ప్రైవేటు వ్యక్తుల భూముల్లోకి) గరిష ్ఠంగా 9మీటర్ల ప్రదేశాన్ని (27అడుగులు) ఖచ్చితంగా విడిచిపెట్టాలి. చెరువు దురాక్రమణని ఆపడానికి ఈ రూల్ పెట్టారు. ఇందులో ఎలాంటి నిర్మాణాలూ చేయరాదు. న్యాయస్థానాల్లో సవాల్ చేసే హక్కుకూడా ఇక్కడ లేదు.

**చెరువుహద్దుల్లోని పట్టాభూములన్నీ ముంపుగానే నిర్ధారిస్తారా**

పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఓ పట్టాదారుడు తన



భూమిని అభివృద్ధి చేస్తున్నారు. ఈయన ల్యాండ్‌కి ఉత్తర హద్దులోనే దొంతికుంట చెరువు ఉన్నది. కాగా నిబంధనల ప్రకారం ఆయన చెరువు అంచునుంచి 9మీటర్ల బఫర్‌జోన్ ప్రాంతాన్ని వదలుకుని..,ఆ లిమిట్ దాటాక డెవలెప్ చేసుకోవాలని శ్రమిస్తున్నారు. ఐతే దొంతికుంట చెరువు ఆక్రమించి ఉన్న సర్వే నెంబర్: 1349 అంచు ఎక్కడి దాకా ఉన్నదో నిర్ధారింపబడితేనే తప్ప..,ఈలక్ష్మణరేఖ గీయడం వీలుకాదు. ఏదో ఇరిగేషన్ అధికారులు వచ్చి..,తమ కంటిచూపుతో గీతలు గీస్తే అది ప్రమాణం కానేకాదు. మాది ఖచ్చితంగా ఇక్కడి దాకా ఉన్నదని సదరు ఇరిగేషన్ వారు టెక్నికల్‌గా దృవీకరించగలగాలి. ఎందుకంటే ఈ చెరువు అంచు ఎక్కడిదాకా ఉన్నదో కనీస గుర్తులు కూడా లేవు. ఉజ్జాయింపుగా చెబుతున్నారు. దీనివల్ల అటు పట్టాదారుడు, ఇటు ఇరిగేషన్ వారు ఇద్దరికీ నష్టం కలుగవచ్చు. ఎలా అంటే ఆ అధికారులు కంటిచూపుతో చెరువు అంచులను చెబితే..,అక్కడ చెరువు భూమి ఇంకా ఇవతలికే ఉన్నట్లయితే..,ప్రైవేటు వ్యక్తి లాభపడతాడు. అలా కాకుండా ఇంకా ఆవలి వైపుకే ఉంటే పట్టేదారు నష్టపోతాడు. అందువల్ల ఈ ఖచ్చితమైన హద్దు ఇప్పుడు నిర్ధారింపబడాలి. ఈ నిబంధన ఇంతేనా.,లేక చెరువుకు హద్దుగా ఉన్న పటా ్టభూములన్నీ ముంపు ప్రాంతంగా పరిగణిం పబడుతుందా అనేది కూడా చూడాల్సి ఉంటుంది. ఇదే నిజమైతే కేవలం బఫర్‌జోన్‌కి 9మీటర్లు వదిలేసినంత మాత్రాన పనిజరగదు. ఇక్కడ డెవలెప్మెంటు ఉండదు

**సర్వేలెన్ని జరిగినా మార్కింగులు లేవు :**

ఈ చెరువు వ్యవహారంమీద సిపి నెంబర్: 860/2005/బి2/తేది:06.09.2005 ద్వారా గౌరవ ఎపి లోకాయుక్త వారు సమగ్ర సర్వే చేసి హద్దులు నిర్ధారించమని ఆదేశించిన క్రమంలో అప్పటి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆపని జరిగింది. దీనికి కేటాయింపబడిన 23.38 ఎకరాల్లో కేవలం 0.30 సెంట్ల భూమి మాత్రమే అన్యాక్రాంతమైందని, అదీ రోడ్డు దాటి వెంకటదుర్గా సమీపంలో గుడిశెల నిర్మాణం ట్రేసయిందని, అంతకుమించి ఇందులో ఎలాంటి అవకతవకలు లేవని స్వయంగా 18.04.2008 తేదీన అప్పటి పాల్వంచ ఆర్‌డిఓ సిహెచ్ వినయ్‌మోహన్ అధికారికంగా ప్రకటించారు. ఆర్‌సినెంబర్: బి/452/05 ద్వారా ఆయన ఈ వివరాలు వెల్లడించారు. ఆ తరువాత అశ్వారావుపేట తహశీల్దార్ వారి నోటీస్ నెంబర్: బి/3274/2012, తేది:17.11.2012, అలానే మరో నోటీస్ నెంబర్ : బి/62152014 తేది:21.11.2014 ల ద్వారా ఈ చెరువుకు హద్దుల్లో భవన నిర్మాణాలు చేపట్టిన కొందరు వ్యాపారులకు నోటీస్‌లు జారీ అయ్యాయి. వీళ్ళు చెరువు బఫర్‌జోన్‌లో ఉన్నారనేది పిర్యాదు. ఈ క్రమంలో రెవెన్యూ స్పందించింది. మీవద్ద ఉన్న ఆధారాలేమిటో తెమ్మంటే వాళ్ళు తీసుకెళ్ళి చూపించారు. అధికారులు సంతృప్తి చెందారు. అంటే వీళ్ళు శిఖంలోనో లేదా బఫర్‌జోన్‌లోనో లేరని స్పష్టమైనట్లే కదా. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే..,ఇప్పటిదాకా దొంతి కుంట చెరువుకి కేటాయింపబడిన విస్తీర్ణాన్ని ఎవ్వరూ ఆక్రమించలేదనేది సుస్పష్టం. ఐతే 2008లో సాక్షాత్తూ లోకాయుక్త వారి ఆదేశాలమేరకు ఉన్నతస్థాయి సర్వే జరిగినప్పుడు ఇరిగేషన్ వారు వారి చెరువు అంచుని గుర్తించేలా ఏదేని ఏర్పాట్లు చేసుకుని ఉంటే బావుండేది. ఆరుతవాత 2018లో మిషన్‌కాకతీయ పథకంలో నిధులు వచ్చినప్పుడైనా సైన్‌బోర్డులు పెట్టుకుని ఉండాల్సింది. ఇప్పుడక్కడ ఏ గుర్తులూ లేవు. మరి వారి చెరువు అంచుని కంటి చూపుతో చెబితే..,ఒకవేళ వ్యవహారాలు కోర్టులదాకా వెళితే ఈ ఇరిగేషన్ అధికారుల కంటి సైగలు నిలబడతాయా అనేది ఇక్కడ ప్రశ్నార్ధకం. "మీ చెరువు హద్దు చూపించండి-మేం బఫర్‌జోన్ వదిలేస్తాం" అంటున్నారు పట్టాభూముల యజమానులు. ఇదంతా ముంపు ప్రాంతమేనని అధికారులు ధృవీకరిస్తే ఇక ఇంతేసంగతులు. ఈ సందర్భంగా 2019 చివరిలో జరిగిన ఆసక్తికర సంఘటనపై ప్రభాతవార్త ప్రత్యేక కథనాన్ని అందిస్తుంది. నడిచెరువులో "ఫర్‌దిపర్పస్‌ఆఫ్ హౌస్‌సైట్స్" అంటూ ఓ మాజీ ఆర్‌డిఓ ఏకంగా నాన్‌అగ్రికల్చర్ కన్వర్షనే ఇచ్చిపారేశారు. ఈ నేపధ్యాన్ని సవివరంగా అందించడం జరుగుతుంది.

## అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకోవాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**గ్రూప్ 3 పరీక్షల నేపథ్యంలో అభ్యర్థులకు పలు సూచనలు జారీచేసిన కలెక్టర్**

**ఖమ్మం, నవంబర్ 15, ప్రభాతవార్త**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ అభ్యర్థులు ప్రశాంతంగా గ్రూప్3 పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 17 ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు గ్రూప్3 పరీక్షలు జరుగుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నారని, వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 830 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 130 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 930 గంటలకు, మధ్యాహ్నం 2 30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు. హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని



అన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందుగా వెళ్లి చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మాథమేటికల్ టేబుల్, లాగ్ టేబుల్, హ్యాండ్ బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్ షీట్స్, జువెలరీ (మంగళసూత్రం, గాజులు సంబంధ ఐటెంలు మినహాయించి), ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని షూస్ వేసుకోవద్దని అన్నారు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. మోడల్ ఓఎంఆర్ షీట్లను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలని, ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళుటకు వీలులేదని, నిబంధనలు పాటిస్తూ, సజావు పరీక్షల నిర్వహణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మావోయిస్టుల కట్టడికి దిగ్బంధనం

**చర్ల : ప్రభాతవార్త**

మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాలలో ఇప్పటికే అనేక ప్రాంతాలలో బేస్ క్యాంపుల నిర్మాణం చేపట్టిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోలకు పెట్టని కోటలా ఉన్న ప్రాంతాలలో మరిన్ని క్యాంపుల నిర్మాణం చేపట్టాయి. చత్తీస్‌గఢ్ తెలంగాణా ప్రాంతాలలో మరో రెండు బేస్ క్యాంపుల ఏర్పాట్ల పనులు చురుగ్గా సాగుతున్నాయి. తాజాగా చత్తీస్‌గఢ్ లోని కొండపల్లి తెలంగాణా రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని చత్తీస్‌గఢ్ సరిహద్దులోని కుర్నపల్లి లో నూతన బేస్ క్యాంపు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. కొండపల్లిలో బేస్ క్యాంపు నిర్మాణం..చత్తీస్‌గఢ్ లోని దండకారణ్యాన్ని సేఫ్ జోన్ గా ఏర్పాటు చేసుకొని అక్కడ సామాంతర పాలన సాగిస్తున్న మావోయిస్టు ఉద్యమాన్ని అణిచివేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపట్టాయి. ఆపరేషన్ కగార్ పేరుతో మావో ఉద్యమాన్ని కూకటివేళ్లతో కూల్చేందుకు కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కంకణం కట్టుకుంది. దండకారణ్యంలోని అనేక ప్రాంతాలలో బేస్ క్యాంపుల నిర్మాణం చేపట్టి కూబింగ్ ను విశృత పరిచింది. ప్రధానంగా మావోయిస్టుల స్థావరాలు షెల్టర్ జోన్ల ప్రాంతాలలో వీటి నిర్మాణం జరిగింది. మావోలకు కొద్దోగొప్పో సేఫ్ జోన్ ప్రాంతమైన కొండపల్లిలో బేస్ క్యాంపు నిర్మాణం చేపట్టడం మావోలను ఉలికిపాటుకు గురిచేసింది. మావోయిస్టు ఉద్యమానికి వారి మనుగడలో మరో ప్రధానమైన ప్రాంతం కొండపల్లి ముఖ్యమైనది. చత్తీస్‌గఢ్ తెలంగాణా మావోయిస్టు ఉద్యమానికి మద్యస్థంగా ఉండే గ్రామం ఇక్కడ ఎన్నో ఏళ్లుగా వారపు సంత జరుగుంది. ఈ సంతకు ఇరు రాష్ట్రాల నుండి అనేక మంది వర్తక వ్యాపారులు సంతలో వ్యాపారం చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. అయితే ప్రధానంగా కొండపల్లి సంత నుండే మావోలకు అవసరమైన నిత్యవసర వస్తువులు వివిధ రకాల సామాగ్రి అందుతున్నాయని అనేక పర్యాయాలు సంతలను నిలిపివేసారు. గత కొంతకాలంగా సంతలనే బ్యాన్ చేసారు. మావోలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలలో బేస్ క్యాంపు నిర్మాణం చేపట్టి పనులు చురుగ్గా పనులు సాగుతుండటంతో మావోలలో ఒకింత అలజడి మొదలైంది. స్మారక స్థూపాల ద్వంసం..కొండపల్లి లో బేస్ క్యాంపు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతుండగా మారోవైపు మావోయిస్టు స్మారక స్థూపాలపై కన్నేసాయి భద్రతా బలగాలు కొండపల్లి గ్రామానికి సమీపంలో ఏర్పాటు చేసిన భారీ స్థూపాలను భద్రతా బలగాలు జేసిబి మిషన్ల సాయంతో ద్వంసం చేసి మావోలకు సవాల్ విసిసారు. బేస్ క్యాంపు నిర్మాణ ఏర్పాటు లో సుమారు పదిహేను వందల మంది ఎస్టీఎఫ్ కోబ్రా డిఆర్జీ సిఆర్పీఎఫ్ బలగాలను మోహరించినట్లు తెలిసింది. మారోవైపు తెలంగాణా చత్తీస్‌గఢ్ సరిహద్దు జిల్లాలైన సుకుమా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కుర్నపల్లిలో బేస్ క్యాంపు నిర్మాణ చేపట్టింది ఇక్కడ ప్రభుత్వం పోలీస్ అధికారులు మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో ఇక్కడ బేస్ క్యాంపు నిర్మాణం చేపడితే మరింత కట్టడికి ఆస్కారం ఉంటుందని నూతన బేస్ క్యాంపు నిర్మాణం చేపట్టారు. ఆదివాసీ గుడేల్లో అలజడినిన్నటి వరకు మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న కొండపల్లి మావోల రాకపోకలను అణువుగా ఉన్న కుర్నపల్లి గ్రామంలో నూతన బేస్ క్యాంపు నిర్మాణ పనులు సాగుతుండటంతో అట్టి నిర్మాణ పనులను ఏవిధంగా అడ్డుకోవాలని మావోయిస్టులు ఆలోచనలో పడినట్లు తెలుస్తుంది. ఆయా గ్రామాలలో నిర్మిస్తున్న బేస్ క్యాంపుల వలన ఇరువురి మద్య ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న అందోళన ఆదివాసీల్లో నెలకొంది.

## అసంపూర్తి పనులతో గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణం?

కారేపల్లి నవంబర్ 15 ప్రభాతవార్త



గ్రామపంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మంజూరైన లక్షలాది రూపాయలు వ్యయంతో నిర్మాణం చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయం ఆరు సంవత్సరాలు దాటుతున్న నేటి వరకు పూర్తి కాకపోవడంతో నిరుపయోగంగా మారింది అనడానికి నిదర్శనం అసంపూర్తి గేటు కారేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని పరిశీలిస్తే అర్థమవుతుంది దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం గేటు కారేపల్లి గ్రామంలో 2016, 17 సంవత్సరానికి సంబంధించి ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ నిధులు తో 22 జనవరి 2018 సంవత్సరమున అప్పటి వైరా శాసనసభ్యులు బానోతు మదన్లాల్ చే శంకుస్థాపన చేసి నిర్మాణపు పనులు ప్రారంభించారు. సంబంధిత కాంట్రాక్టర్ స్లాబ్ వేసి నిర్మాణ వ్యయం పెరుగుతుండడంతో నష్టం వస్తుందని అర్ధాంతరంగా పనులు నిలిపివేశారు పాత ఎస్టిమేట్ ప్రకారం నిధులు మంజూరు కాగా ప్రస్తుతం పూర్తి చేయాలంటే సవరించిన వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని నిధులు విడుదల చేస్తే పెండింగ్ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది దీంతో పంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులు ఆగిపోయి ఆరు సంవత్సరాలు దాటుతున్న మరల ప్రారంభం కాలేదు ఇది ఇలాగనే కొనసాగితే కొన్ని రోజులైన తర్వాత ఎందుకు పనికిరాకుండా పోయే అవకాశాలు ఉన్నాయి . అసంపూర్తి నిర్మాణాలకు సంబంధించి ప్రజా ప్రతినిధులు మండల అధికారులు ఎవరు పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ నిర్మాణాలు ఇలాగనే ఉంటాయని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు గేటు కారేపల్లి గ్రామంలో పాత పంచాయతీ కార్యాలయ భవనం శిధిలావస్థకు చేరుకోవడంతోపాటు ప్రజా అవసరాలకు ఉపయోగంగా ఉండటం లేదు దీంతో పంచాయతీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయం ఎప్పుడు పూర్తవుతుందో అధికారులే తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుత వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవ తీసుకొని పంచాయతీ కార్యాలయం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అప్పయ్య శివాలయంలో ప్రత్యేక పూజలు





కల్లూరు, నవంబర్ 15, ప్రభాతవార్త

కల్లూరు మండల సమీపంలోని పుల్లయ్య బంజర గ్రామ పంచాయితీ పరిధిలో కార్తీక పౌర్ణమి సందర్భంగా కాశ్మీర మహా శివాలయంలో తెల్లవారుఝాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గం. 6.00లకు శివాలయం ముందు జ్వాలా తోరణం వెలిగించి, దానిలో నుండి శివపార్వతులను తీసుకువచ్చి, పురవీధుల్లో ఊరేగించి, ఆలయంలోకి తీసుకెళ్ళారు. తదుపరి భక్తులు కాశీర్మ శివాలయానికి





ప్రత్యేకమైన మహిమ గల దేవాలయంగా పేరు ప్రఖ్యాతులు కలవు. కార్తీకమాసంలో 30 రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించి, శివయ్యకు కార్తీక పౌర్ణమి రోజున ప్రత్యేక పూజలు నిర్వహస్తూ ఒత్తులు వెలిగించే కార్యక్రమంకు మండలం, గ్రామాల నుండి పిల్లలు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎస్‌విడి. ప్రసాద్, ఆలయ అర్చకులు సురేష్ శర్మ, ఆలయ కమిటి అధ్యక్షులు మాడిశెట్టి వెంకటేష్, పొంగులేటి మహేందర్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాలొగని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## పుల్లయ్య బంజర్‌లో ఘనంగా అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమం





కల్లూరు, నవంబర్ 15, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో రామాలయం నందు సుమారు 40 మంది అయ్యప్పస్వాములకు ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు రాధాకృష్ణన్ నాయర్ ఇరుముడి కార్యక్రమం నిర్వహించి, వారిని దీవించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన స్వాములు శివ లీల కృష్ణస్వామి, మురళి స్వామి, నీలం జమలయ్య స్వామి, ఉప్పు సాంబశివ బ్రదర్స్, వేణు స్వామి, బుర్రి వెంకటరామారావుస్వామి, జక్కు కృష్ణయ్య స్వామి, సాయిని రవిస్వామి, ఉప్పు అంజయ్య స్వామి, పుచ్చా శ్రీనివాసరావు స్వామి, సిద్దు స్వామి, సాయం లక్ష్మణరావు స్వామి, వంగల శ్రీను స్వామి, పెద్దబోయిన విజయ్‌స్వామి, పెద్దబోయిన సాయి స్వామి, పోలోజు కనకాచారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



కల్లూరు, నవంబర్ 15, ప్రభాతవార్త

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదినం సందర్భంగా మంత్రి తుమ్మల ప్రధాన అనుచరుడు చిత్తలూరి నరేష్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ సమీపంలో గల శివాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మహిళా ఛైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరితో పాటు చిత్తలూరు నరేష్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోట్రు సత్యనారాయణ, లక్కినేని కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూజలను పురస్కరించుకొని అక్కడ నుంచి పట్టణంలో గల ప్రధాన సెంటర్లో అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ముందుగా బాణాసంచా కాల్చి మంత్రి తుమ్మలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తోటకూర శేషగిరిరావు, రాజబోయిన శ్రీనివాసరావు, కంభంపాటి పుల్లాచారి, ఆళ్ళకుంట నరసింహారావు, లక్కినేని రమేష్, ఇజ్జగాని శ్రీలత, లక్కినేని కృష్ణ, తురాబ్ అలీ, యాకూబ్ అలీ, తండు రాములు, నల్లగట్ల పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న ఆరు గ్యారెంటీలను వెంటనే అమలుచేయాలి

కల్లూరు, నవంబర్ 15, ప్రభాతవార్త



ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న ఆరు గ్యారెంటీలను వెంటనే అమలుచేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిగుళ్ళ బాబు అధ్యక్షతన సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పార్టీ మండల కమిటి సమావేశంలో మాదినేని రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హామి ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని , రైతు భరోసా, రుణమాఫీ కాని రైతులకు రుణమాఫీ, పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, అన్ని రకాల ధాన్యానికి రూ. 500 బోనస్ చెల్లించాలని అన్నారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమం తప్పదని అన్నారు. ఈ సమావేశంలో తన్నీరు కృష్ణార్జునరావు, శీలం సత్యనారాయణరెడ్డి, సామినేని వీరభద్రం, ముదిగొండ అంజయ్య, తన్నీరు కృష్ణవేణి, దోమతొట్టి పుల్లయ్య, గంపల శ్రీనివాస్, రేసు నాగేశ్వం రావు, రాజులపాటి రాములు, నాయుడు చందర్‌రావు పాల్గొన్నారు

# మొదటి అర్ధ భాగంలో సింగరేణి అదుర్స్

**- గతేడాదితో పోల్చితే వెయ్యి కోట్ల కన్నా ఎక్కువ స్థూల లాభం**

**- 36 శాతం వృద్ధి ఆర్థిక క్రమశిక్షణతో పెరిగిన లాభాలు**

**- స్వయంగా పనితీరును సమీక్షిస్తున్న సీఎండీ బలరాం**



కొత్తగూడెం, నవంబర్ 15 - ప్రభాతవార్త:

తీవ్ర వర్ష ప్రభావాన్ని అధిగమిస్తూ, తన వినియోగదారులకు తగినంత బొగ్గును సరఫరా చేస్తూ సింగరేణి సంస్థ గడచిన ఏడు నెలల కాలంలో గతేడాదితో పోల్చితే వెయ్యి కోట్ల కన్నా ఎక్కువ లాభం గడించి ముందుకు దూసుకుపోతోంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి అర్థ భాగంలో భారీ వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తి కి కొన్ని అవాంతరాలు ఏర్పడినప్పటికీ.. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత ఇప్పుడు మళ్లీ ఉత్పత్తి రథం వేగంగా కదులుతోంది. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ప్రతిరోజు అన్ని ఏరియాలతో ఉత్పత్తి పై ప్రత్యేకంగా సమీక్షిస్తూ, అవాంతరాలను అధిగమించేందుకు రోజువారీగా దిశా నిర్దేశం చేస్తూ లక్ష్యాల సాధన దిశగా అన్ని శాఖలను సమాయత్తం చేస్తున్నారు. ఫలితంగా బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపులో గణనీయమైన వృద్ధి కనిపిస్తోంది. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ వార్షిక ఉత్పత్తి లక్ష్యం 720 లక్షల టన్నులను సాధించాలని సింగరేణి వ్యాప్త అధికార యంత్రాంగం సమాయత్తమై పనిచేస్తుంది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు బొగ్గు అమ్మకం ద్వారా రూ.17151 కోట్లు, విద్యుత్ అమ్మకాల ద్వారా రూ.2286 కోట్ల టర్నోవర్ను నమోదు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు బొగ్గు, థర్మల్ విద్యుత్ అమ్మకాల ద్వారా పన్ను చెల్లింపునకు ముందు రూ.4 వేల కోట్ల స్థూల లాభాన్ని కంపెనీ ఆర్జించింది. గతేడాది ఇదే సమయానికి ఆర్థించిన రూ.2932 కోట్ల మీద ఇది 1072 కోట్లు అదనం కావడం విశేషం. మొత్తమ్మీద గతేడాదితో పోల్చితే స్థూల లాభంపై 36 శాతం వృద్ధి నమోదైంది. ఆత్మ విశ్వాసం, ఉత్సాహం నింపిన ప్రభుత్వ ప్రోత్సాహం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఇటీవలనే సింగరేణి చరిత్రలోనే అత్యధిక లాభాల వాటా 796 కోట్ల రూపాయలను ప్రకటించి చెల్లించేలా ఆదేశాలివ్వడం, అలాగే దీపావళి బోనస్ 358 కోట్ల రూపాయల చెల్లింపుతో పాటు కార్మికుల రక్షణకు సింగరేణి ప్రత్యేక చొరవ చూపడం కూడా వారిలో కార్మిక శ్రేణుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం సహకారం, దిశా నిర్దేశంతో కంపెనీ కల్పించిన కోటి రూపాయల ప్రమాద బీమా వారిలో ధీమాను పెంచుతోంది. అలాగే కొత్తగూడెం ఏరియాలోని వీకే ఓసీ, ఇల్లందు ఏరియాలోని జేకే ఓసీలకు అటవీ అనుమతులు లభించడం సంస్థ భవిష్యత్కు భరోసానిచ్చాయి. ముఖ్యంగా మణుగూరు, రామగుండం1, ఇల్లందు, కొత్తగూడెం, ఆర్జీ3, తదితర ఏరియాల్లో ప్రొడక్షన్ డే నిర్వహిస్తూ యంత్రాల వినియోగాన్ని 20 గంటల వరకు పెంచగలిగారు. వర్షాకాలంలో రోజుకు లక్ష టన్నులకు పడిపోయిన ఉత్పత్తి పుంజుకుని ఇప్పుడు 2.2 లక్షల టన్నులకు చేరుకుంటోంది. రానున్న రోజుల్లో ఇది మరింత పెరగనుంది. మొత్తమ్మీద కష్టించి పని చేస్తేనే కంపెనీ మనుగడ ఉంటుందని, కంపెనీ ఉంటేనే తమకు మనుగడ ఉంటుందన్న విషయాన్ని కార్మికుల్లోకి తీసుకెళ్లగలిగారు. దీంతో ఉత్పత్తి ప్రక్రియలో ఉద్యోగులు అంకితభావంతో పని చేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 5 నెలల కాలంలో నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా ముందుకు సాగుతున్నారు. ఫలితంగా కంపెనీ గతేడాది కన్నా ఎక్కువ అత్యధిక ఉత్పత్తి, లాభాల దిశగా దూసుకెళ్తోంది.

# సహజసిద్ధ వనరులతో ఇటుకలు తయారు చేసుకోవడానికి ప్రత్యేక శిక్షణలు

**-ఎమ్మెల్యేలకు వివరించిన**

**జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



తక్కువ పెట్టుబడి తో అందమైన గృహాలు నిర్మాణం చేసుకొని జీవించడానికి గ్రామాలలో లభించే వనరులతో మన్నికైన ఇటుకలు తయారు చేసుకోవడానికి ప్రత్యేక శిక్షణలు అందించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ. పాటిల్ శాసనసభ్యులకు తయారుచేసిన ఇటుకులను ఆయన చూపించారు. శుక్రవారం నాడు వైటీసీలో మట్టితో తయారుచేసిన ఇటుకలను ఆయన వాటి తయారీ విధానము ఇటికలు తయారీకి కావలసిన ముడి సరుకుల గురించి ఆయన వారికి వివరించారు. సహజంగా గ్రామాలలో దొరికే మట్టి పంట చేల గట్లలో దొరికే రాళ్లతో మనకు కావలసిన సైజులో ఇటుకలు తయారు చేసుకొని ఇంటి నిర్మాణం చేపట్టుకోవచ్చని ఆయన అన్నారు. ఇటికల తయారీకి ఏడు శాతం మట్టి రెండు శాతం సున్నం ఒక శాతం సిమెంటు కలిపి తయారుచేసి 20 రోజులు పాటు ఆరబెట్టి వాటితో ఇంటి నిర్మాణాలు చేపడితే పది సంవత్సరాల పాటు ఇల్లులు చెక్కుచెదరవని ఆయన అన్నారు. ప్రస్తుతం 80 మందికి వీటి శిక్షణ అందించడం జరిగిందని ప్రతి గ్రామములో మట్టితో తయారు చేసే ఇటికలకు సంబంధించిన యంత్రాలు సరఫరా చేస్తామని దాని ద్వారా ఆదివాసి గిరిజనులు తప్పనిసరిగా మట్టితోనే నిర్మాణం చేసుకొని డబ్బుని పొదుపు చేసుకునేలా యువతకు ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నామని, వీటికి సంబంధించిన యంత్ర సామాగ్రి సబ్సిడీ రూపంలో గిరిజన యువతి యువకులకు అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన శాసనసభ్యులకు సూచించారు. అందుకు శాసనసభ్యులు త్వరలో కట్టబోయే ఇందిరమ్మ ఇండ్లకు తప్పనిసరిగా ఇటువంటి ఇటుకలు వాడడానికి మా వంతు సహకారం అందిస్తామని, నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులు తప్పనిసరిగా చిన్న తరహా పరిశ్రమల ఇటుకల తయారీని ఏర్పాటు చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాక పదిమందికి ఉపాధి కల్పించాలని ఆయన అన్నారు. డిఆర్డిఓ విద్యాచందన, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో రాంబాబు, డి ఈ హరీష్, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి కుటుంబసర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**-పొరపాట్లు లేకుండా ఆన్లైన్లో నిర్దిష్ట సమయంలో నమోదు చేయాలి**

**-సర్వేను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను కుటుంబంలోని ప్రతి ఒక్కరిని మిస్ కాకుండా నమోదు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని ఐటీడీఏ రోడ్డులో ఇంటింటి సర్వేను ఆయన పర్యవేక్షించి వివరాల సేకరణలో వివరాలకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎన్యూమరేటర్లను అడిగి తెలుసుకుని ఇబ్బందులు ఏమైనా ఉంటే సూపర్వైజర్లకు లేదా ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ నెలలో ఇంటింటికి స్టిక్కర్ వేసిన ఇండ్లను తప్పనిసరిగా కుటుంబంలోని ప్రతి ఒక్కరిని వదలకుండా వివరాలు పొందుపరచాలని, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి 57 పైగా అంశాలలో వివరాలు నమోదు చేయాలని అన్నారు. నమోదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచాలని, ఎటువంటి పొరపాట్లు లేకుండా ఆన్లైన్లో నిర్దిష్ట సమయంలో నమోదు చేయాలని అన్నారు. అనంతరం గోదావరి స్నానాల ఘాటులను పరిశీలించి శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శనానికి ముందు వచ్చే భక్తులు తప్పనిసరిగా గోదావరిలో స్నానం చేస్తారని, సరదాగా గోదావరిలో విహరించడానికి తక్కువ రేట్ లో ప్రయాణించడానికి పుత్తిలాంటి పడవలు ఉపయోగించుకునే విధంగా మత్స్య శాఖ వారు ఏర్పాట్లు చేయాలని, ఇటువంటి చిన్నపాటి పడవల వలన భక్తులకు ఆర్థికంగా వెసులుబాటు కల్పించడమే కాక సమయం వృధా కాకుండా త్వరగా విహరించి దైవదర్శనానికి వెళ్లిపోవచ్చని ఆయన అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పర్యాటక స్థలంగా ఏర్పాట్ల కొరకు కిన్నెరసాని తుమ్మలచెరువు రేగళ్ల ఇంకా కొన్ని మండలాలలో ప్రత్యేకించి చెరువులను గుర్తించామని తప్పనిసరిగా పుట్టి లాంటి పడవలను అందుబాటులోకి తెస్తామని అన్నారు. భక్తులు గోదావరిలో స్నానాలకు లోతు ప్రదేశాలకు వెళ్లకుండా రేవు నుండి పది మీటర్ల దూరంలో గొలుసులతో స్తంభాలు ఏర్పాటు చేస్తామని అక్కడ అందుబాటులో లైఫ్ జాకెట్లు లైఫ్ రింగు బాల్స్ ఉంచుతామని ఎవరైనా యాత్రికులు నీటిలో మునిగిపోతే అక్కడ ఉన్న భక్తులు వారికి అందించే విధంగా అందుబాటులో ఉంచుతామని అన్నారు. అనంతరం భద్రాచలంలోని శిశు గృహ కేంద్రాన్ని పరిశీలించి ఎవరికి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యాచందన, దేవస్థానం ఈవో రమాదేవి, ఇరిగేషన్ ఏఈ వెంకటేష్, తాసిల్దార్ శ్రీనివాస్, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ రాంబాబు, లైఫ్ జాకెట్ల ప్రాసెసింగ్ సభ్యుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## హోరెత్తిన అయ్యప్పస్వామి నగర సంకీర్తన

**-లక్ష్మీనగరంలో అయ్యప్పస్వాముల నగర సంకీర్తన**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో అయ్యప్పస్వామి, భవాని, సాయిబాబా దీక్ష చేపట్టిన మాలధారులు పౌర్ణమి సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున అయ్యప్పస్వామి నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, సంకీర్తనలతో లక్ష్మీనగరం గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్పస్వామి పాటలతో నగర సంకీర్తన హోరెత్తింది. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు, జీరి సత్యనారాయణరెడ్డి, వేముల శ్రీను, గోసుల వెంకటేశ్వర స్వామి, పంపన పవన్కుమార్, డింగి నాగేశ్వరారవు, పిలకా నరేందర్రెడ్డిలతో సుమారు 100 మంది దీక్షపరులు భక్తులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయ జమ ఖర్చులు భక్తులకు తెలిపాలి

**-ఆలయ పూర్వవైభవం కోసం కొత్తపాలక వర్గాన్ని నియమించాలి**

**-టీటీడీ హిందూ ప్రచార పరిషత్ ధర్మాచార పిలకా నాగేందర్రెడ్డి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ వారి దేవాలయంలో ఆదాయం వెండి, బంగారు నగలు దుర్వినియోగ ఆరోపణలపై దేవాలయ కమిటీ జమ ఖర్చులను తెలిపాలని తిరుమల తిరుపతి దేవస్థానంలు హిందూ ప్రచార పరిషత్ ధర్మాచార్య పిలకా నాగేందర్రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భక్తుల్లో కొలువైన శ్రీముత్యాలమ్మ అమ్మవారికి ఎంతో పేరుప్రతిష్టలు ఉన్నాయని, అటువంటి ఆలయంపై ఆరోపణలు రావడం దురదృష్టమకరమని, భక్తుల మనోభావాలను దెబ్బతియకుండా ఆలయ కమిటీ తమపై వచ్చిన ఆరోపణలపై జమ ఖర్చులు, బంగారు నగల వివరాలు, ఆదాయ లావాదేవీలను గ్రామస్తులకు, భక్తులకు వివరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేవాలయానికి నూతన కమిటీని ఏర్పాటు చేసి ఆలయానికి పూర్వవైభవం వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. రాజకీయ ప్రమేయం లేకుండా ఆలయానికి నూతన కమిటీని ఎన్నుకుని ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముత్యాలమ్మ అమ్మవారి జాతర సమయంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు పేరుగాంచిన ప్రముఖ కళాకారులతో నిర్వహించే వారని, గత సంవత్సరంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు విఫలం అయ్యాయని ఆయన ఆరోపించారు. దేవాలయానికి నూతన కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన స్టీరింగ్ కమిటీకు కోరారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కార్తీక పౌర్ణమి సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని పలు దేవాలయాల్లో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామునే పవిత్ర గోదావరి నదిలో స్నానమాచరించి కార్తీక దీపాలను వెలిగించారు. అలాగే మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల, దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న శ్రీఆత్మారామ చంద్రస్వామి వారి దేవాలయం, శ్రీముత్యాలమ్మవారి దేవాలయం, గోదావరి వద్ద నందులరేవు సమీపంలో శివాలయం, సాయిబాబా వారి ఆలయం, లక్ష్మీనగరంలో దాసాంజనేయ స్వామి వారి దేవాలయం, నర్సాపురంలో ఉన్న అరుణాచలక్షేత్రంలో భక్తులు కార్తీక పౌర్ణమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం పలు దేవాలయాల్లో దీపాలను వెలిగించారు. అభిషేక కార్యక్రమాలు నిర్వహించి పరమేశ్వరుని కృపకు పాత్రులయ్యారు. అదేవిధంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా పలు గ్రామాల్లో పుట్టల వద్ద నాగేంద్రుడికి పూజలు నిర్వహించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుమ్మల జన్మదిన వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కో.ఆపరేటివ్, చేనేత టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ను కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టుకున్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ... మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజల మన్ననలను పొందుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని, ఏజెన్సీలో ఆయన చేసిన అభివృద్ధి మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మట్టా శివాజీ, పిలకా వెంకటరమణారెడ్డి, గడ్డం బాలాజీ, కెల్లా శేఖర్, అర్జున్, శ్రీధర్, కన్నా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని పలు చోట్ల ఆదివాసీ, ఉద్యమ వీరుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామపంచాయతీలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ .. ఆదివాసీ హక్కుల కోసం బిర్సా ముండా చేసిన ఉద్యమాలను గుర్తు చేసుకున్నారు. అలాగే మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న ఏకలవ్య పాఠశాల ఆవరణలో బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో గుండి వెంకటేశ్వరరావు, నాగేంద్రబాబు, రేసు ఆదినారాయణమూర్తి, ముర్రం వీరభద్రం, రేసు రాంబాబు, కొర్సా రమణ, సోందె మల్లుదొర, సరియం కోటేశ్వరరావు, పలువురు ఆదివాసీ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ ఆధ్వర్యంలో బిర్సా ముండా జయంతి వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఆదివాసీ హక్కుల పోరాట యోధుడు బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పీఎం ధర్తీ ఆభజన్ జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ముందుగా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులుఅర్పించారు. అనంతరం బిర్సా ముండా జీవిత చరిత్రను కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ, మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు, భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, ఒబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు ఉపేందర్, కుంజా సంతోష్, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గద్దం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణం రాజుపేట కాలనీకు చెందిన వెంకటరమణమూర్తి, సందీప్ అనే ఇద్దరు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావును ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు పెట్టించారు. ఈ సందర్భంగా వచ్చిన నగదు రూ.17,500, సందీప్‌కు రూ.42,000లను వారి కుటుంబసభ్యులకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా అనారోగ్య బాధితుల కుటుంబాలు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల నాయకులు కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెళ్ల తిరుపతిరావు, పెద్దినేని శ్రీనివాస్, చింతాడి చిట్టిబాబు, భీమవరపు వెంకటరెడ్డి, చాట్ల రవి,కాపుల శ్రీను,యూత్ నాయకులు సమీర్, గాడి విజయ్,ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్రరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సారపాక పెద్ద మసీద్ అధ్యక్షుడిగా మహమ్మద్ ఖాన్ నియామకం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త





సారపాక పెద్ద మస్జిద్ (మస్జిద్ ఏ దావత్)అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ ని శుక్రవారం ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ముస్లిం మత పెద్దలకు ముస్లిం సోదరులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా శక్తికి మించి పలు అభివృద్ధి కార్యక్రమాలు అందరి సహాయ సహకారాలతో చేపడతానని త్వరలోనే కమిటీ సభ్యులను ఎన్నుకుంటానని తెలియజేశారు.

# అడవి జంతువుల బారి నుండి పంట పొలాల రక్షణ కొరకు వెదురు మొక్కలు కంచె

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

బూర్గంపహాడ్ ,నవంబర్ 15,ప్రభాతవార్త:



ఆదివాసి గిరిజన గ్రామాలలోని రైతుల పంట పొలాలలో అడవి జంతువుల భారీ నుండి రక్షణ కొరకు కంచె ఏర్పాటు చేసుకోవడానికి పొలాల చుట్టూ వెదురు మొక్కలు నాటుకోవడానికి రైతులకు వెదురు మొక్కలు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున వేదురు మొక్కలు అవసరం ఉన్నదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బూర్గంపాడు మండలంలోని కందులపాడు గ్రామంలో ఉన్న నర్సరీని శుక్రవారం ఆయన సందర్శించారు. నర్సరీలో ఏ విధమైన మొక్కలు పెంచుతున్నారని నర్సరీ ఇంచార్జ్ ను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన రైతులు సేంద్రియ వ్యవసాయంతో వ్యవసాయం చేసుకోవడమే కాక తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే పంటలు పండించడానికి వారితోపాటు మునగ చెట్లు మరియు ఇతర ఫలాలకు సంబంధించిన చెట్లు వేసుకుని ఆర్థికంగా బలోపేతం కావడానికి వ్యవసాయ అధికారులతో ప్రత్యేక సమావేశాల ద్వారా వారికి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా మునగ పంటలు సాగు చేసుకోవడానికి అవి పెరిగే వరకు వాటికి రక్షణగా వెదురు మొక్కలను పొలం చుట్టూ కంచెలుగా ఏర్పాటు కొరకు రైతులకు అందించడానికి తప్పనిసరిగా వెదురు మొక్కలు అవసరం ఉన్నదని ఆయన అన్నారు. పది ఎకరాల వెదురు టేకుతో పాటు 16 రకాల అడవి మొక్కలు పెంచుతున్నందున వాటి రక్షణ జాగ్రత్తగా చూసుకోవాలని ఎక్కువ శాతం వెదురు మొక్కలు పెంచే ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా నీరు పోయించాలని కలుపు మొక్కలు పెరగకుండా చూడాలని బీట్ ఆఫీసర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, నర్సరీ ఇంచార్జ్ బీబీ నాయక్ బీట్ ఆఫీసర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా కార్తీక పౌర్ణమి పూజలు.

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు.

## భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన పోలీసు అధికారులు.

ప్రభాతవార్త పినపాక, నవంబర్ 15.



కార్తీక మాసంలో శివునికి అత్యంత ప్రీతి కరమైన రోజు కార్తీక పౌర్ణమి కావడంతో శుక్రవారం వేకువ జామునే భక్తులు గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి చింతల బయ్యారం లో గల శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయం, సీతంపేట గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి స్వామి శివాల యాలలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయా లు అయ్యప్ప, శివ, దుర్గామాతల మాలలు ధరించిన స్వాములతో మహిళ భక్తులతో కిటకిటలాడాయి. గోదావరి వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక పంచాయతీ అధికారులు,ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు,సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ లు భద్రత చర్యలు తీసుకొని, ఏర్పాట్లును స్వయంగా పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం ఆలయాలలో మహిళా భక్తులు కార్తీక దీపాలను వెలిగించి దేవదేవుడి నామాన్ని స్మరించుకున్నారు. ఆలయాలు భక్తులతో కార్తీకశోభను సంతరించుకున్నాయి.

# ప్రజాదరణ ఓర్వలేక ఎమ్మెల్యే పాయం పై సోషల్ మీడియాలో పోస్టులు

అశ్వాపురం, నవంబర్ 15, ప్రభాత వార్త



పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు నియోజకవర్గంలో ప్రజల నుండి లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే, టిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో పనికిరాని పోస్టులు పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ హయాంలో మంజూరైన అశ్వాపురం సెంట్రల్ లైటింగ్ , గొందిగూడెం ఇసుక వాగుపై వంతెన, తుమ్మల చెరువు పంచాయతీలో ఇసుకవాగు పై వంతెన నిర్మాణాలు చేపట్టక అసంపూర్తిగా మిగిలాయి అన్నారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నేతలను విమర్శిస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, తెల్లం వీరభద్రం, గాదే వెంకటరెడ్డి, బచ్చు వెంకటరమణ, ఆవుల రవి, రాగం మల్లయ్య,చెంచల రాము, లంకమల్ల కొండలరావు,గొల్లపల్లి నరేష్ కుమార్,మల్లికార్జునరావు, కొమ్ము ఈశ్వర్, సబ్కా పిచ్చయ్య, ఉకే వెంకటేశ్వర్లు,కమ్మల వెంకన్న, విజయ్ వేముల, సోడా వెంకటేశ్వర్లు,తాటి రాంబాబు, మల్లేష్ కలేటి వీరయ్య,కోలా శశికాంత్, కుంజ జాను,చింతల హరీష్ బాబు తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో ఘనంగా అఖండ దర్మదీపం ప్రతిష్ట

గార్ల, నవంబర్15 ప్రభాతవార్త:

మండల పరిధి రాజ్యతండా గ్రామంలో స్వయంభూగా వెలసిన శ్రీఅన్నపూర్ణదేవి సమేత కాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో నూతనంగా అఖండ ధర్మదీపం ప్రతిష్టించారు. మండల కేంద్రం నుండి 1.5కి.మీ దూరంలో గల రాజ్యతండా గ్రామంలో వెలసిన శ్రీఅన్నపూర్ణదేవి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో కార్తికమాసోత్స వాలను పురస్కరించుకొని శుక్రవారం కార్తీకపౌర్ణమి పర్వదినం సందర్భంగా తెల్లవారు జామునుండియే భక్తులచే స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రోచ్ఛరణాలతో స్వామి, అమ్మవారలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పండ్లు, పూలు, పసుపుకుంకుమలు, పట్టువస్త్రాలు సమర్పించి ఘనంగా అలంకరించారు. గ్రామప్రజలు, భక్తులు గంధం, పసుపురంగుల దుస్తులు, మహిళలు చీరలు ధరించి స్వామివారి అభిషేకాలలో పాల్గొన్నారు. సాయంత్రం 5గం.లకు ఆలయంలో వేదపండితుల వేదమంత్రోత్ఛరణాలు, సన్నాయి మేళతాళాలు, హరహర మహాదేవ శంభోశంకర భక్తుల నామ స్మరణాల నడుమ భక్తిశ్రద్ధలతో నూతనంగా అఖండ ధర్మదీపం ప్రతిష్ట జరిపించారు. ఈఅఖండ ధర్మదీపం ప్రతిష్ట ఎంతో శుభసూచకమని, అఖండధర్మ దీపం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని దీపం వెలిగించిన తదుపరి నిత్యం ఇంట్లో పూజాగదిలో దీపం వెలిగించుకుంటే ఆఇంట్లో అష్టైశ్వరాలు సిద్ధిస్తాయని శాస్త్రప్రకారం తెలియవస్తుందని వేదపండితులు, ఆలయ పూజారి ధరావత్ శ్రీనివాస్‌రావు స్వామి తెలిపారు. అనంతరం ఆలయ ఆవరణలో దాత వెంకన్న నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో భక్తులు ప్రసాదాలను స్వీకరించారు. స్వామివారి అభిషేకాలు, అఖంఢదీపం ప్రతిష్టలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించి విజయవంతం చేసినందుకు శ్రీఅన్నపూర్ణ కాశీవిశ్వేశ్వం స్వామి కృపకటాక్షాలకు కలుగునని పూజారి తెలిపి, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో భక్తులు శంకర్ స్వాతి దంపతులు, లష్కర్ శాంతి దంపతులు, ధరావత్‌పద్మ, జానకీ, మధన్‌లాల్ మౌనిక, అమర్‌సింగ్ కాంతి, గోపి, శ్రీను సరోజ, బిటినాయక్, మోహన్, ప్రవీణ్, రమేష్, వెంకన్న, తదితరులున్నారు.



## భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**మధిర నవంబర్ 15 ప్రభాతవార్త**

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పెద్ద ఎత్తున భక్తులు ఆలయాలకు పోటెత్తారు. పట్టణంలోని వైరా నది సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ మహా మృత్యుంజయ స్వామి ఆలయంలో స్వామివారి సన్నిధిలో వేకువజాము మూడు గంటల నుండి భక్తులు నదిలో పుణ్య స్థానాలు ఆచరించి స్వామివారి దర్శనాలను చేసుకున్నారు. మహిళలు స్వామివారి ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున కార్తీకదీపాలను వెలిగించి



భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆకాశదీపం కార్యక్రమం తో పాటు కార్తీకదీపం వేడుకలను పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకొని నిర్వహించారు. పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో, శ్రీలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో, వర్తక సంఘం వెంకటేశ్వర స్వామి ఆలయంలో, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో కార్తీకదీపం వెలిగించే కార్యక్రమాలను భక్తులు నిర్వహించి ప్రత్యేక పూజలను చేశారు. ఆలయాలలో భక్తుల రద్దీని ముందస్తుగా అంచనా వేసి ఏర్పాట్లను చేసి తీర్థప్రసాద వితరణను ఆలయ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ ఎస్ఐ సంధ్య ఆధ్వర్యంలో ఏ ఎస్ ఐ లు కానిస్టేబుల్ బందోబస్తు నిర్వహించారు.

## యన్టీఆర్ కాలనీ వద్ద రోడ్డుప్రమాదం ఒకరు మృతి



**మధిర నవంబర్ 15 ప్రభాతవార్త**

సత్తుపల్లి పట్టణ శివారు ఎన్టీఆర్ కాలనీ మూలమలుపు ప్రాంతంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరుమృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న సంఘటన చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామానికి చెందిన వెలిశాల రాజా 34 భార్య కావ్య లు గంగారం నుండి స్వగ్రామమైన రేజర్ల ద్విచక్ర వాహనంపై వెళుతుండగా సత్తుపల్లి శివారు ఎన్టీఆర్ కాలనీకి చేరుకోగానే విజయవాడ వైపు నుండి సత్తుపల్లి వైపు ఎదురుగావస్తున్న



కారు ఢీకొనటంతో భార్యాభర్తలిద్దరకు తీవ్ర గాయాలు అయ్యాయి సంఘటన ప్రదేశం నుండి స్థానికులు అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు పంపి చికిత్స చేయించ గా భర్త వెలిశాల రాజా పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు భార్య కావ్య గాయాలు అవటంతో సత్తుపల్లి ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతుంది మృతి చెందిన వెలిశాల రాజా గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ అగా విధులు నిర్వహిస్తున్నారు. ఈరోజు సెలవు కావటం మూలంగా స్వగ్రామమైన రేజర్లకు ద్విచక్ర వాహనంపై భార్యాభర్తలు వెళుతుండగా మార్గ మధ్యలో ఈ సంఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు ఎస్ఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## కామేపల్లిలో అయ్యప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన

**కామేపల్లి, నవంబర్ 15 (ప్రభాతవార్త):** కామేపల్లిలో అయ్యప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారికి అఖండ దీపంతో నగర సంకీర్తన చేసి పెద్ద చెరువులో స్నానం చేశారు. అదే విధంగా 18రకాల అభిషేకాలు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో మొండ్రు పుల్లయ్య గురుస్వామి, భూక్యా సామ్య స్వామి, ఆరుద్ర బ్రహ్మం స్వామి, అజ్మీర మహేందర్ స్వామి, జర్పల రామారావు స్వామి, గోపాలపురం అయ్యప్ప స్వాములు, రామకిష్టాపురం ఆంజనేయ స్వామిదీక్షపరులు హనుమంతు స్వామి, బిక్షం స్వామి, రాంచరణ్ స్వామి, రమేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం



**నేలకొండపల్లి, నవంబర్ 15 (ప్రభాతవార్త):** కార్తీక పౌర్ణమి పర్వదినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం రాత్రి నేలకొండపల్లి లోని శ్రీకోనేరు ఆంజనేయస్వామి దేవాలయం నందు పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దాదాపు 200 మంది మహిళలు కార్తీక దీపోత్సవంను విజయవంతంగా నిర్వహించారు. స్వామి వారి దేవాలయం నందు దీపాలు, పూలతో ఓంకారం, స్వస్తిక్ లింగాకారం, త్రిశూలం చేతితో అమర్చి ఆర్యవైశ్య మహిళలు దీపోత్సవంను ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు యర్ర నాగేశ్వరరావు, మాటూరి సుబ్రహ్మణ్యం, కొత్తా రమేష్, కందిమళ్ళ హరిబాబు, అప్పన ధనుంజయరావు, రేగూరి వాసవి, దోసపాటి కల్పన, కొత్తా భవాని, యర్ర సరస్వతి, కొత్తా కరుణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం, శ్రీకోనేరు ఆంజనేయస్వామి దేవాలయం అర్చకులు టి.మధుసూదనాచార్యులు భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందచేసారు. అలాగే, స్థానిక శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం, శ్రీభీమేశ్వరస్వామి దేవాలయంల నందు కూడా కార్తీక దీపోత్సవంను మహిళలు, భక్తులు ఘనంగా నిర్వహించారు.

## బిర్సాముండా జయంతి వేడుకలు

**కామేపల్లి, నవంబర్ 15 (ప్రభాతవార్త):** కామేపల్లి మండలం టేకులతండాలో ధర్తీ ఆబా భగవాన్ బిర్సాముండా 150వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీపీవో ఆశాలత, డీఎల్పీవో రాంబాబు, డీసీసీబీ డైరెక్టర్ మేకలమల్లిబాబు







యాదవ్, ఎంపీడీవో జి.రవీందర్, తహశీల్దార్ సీహెచ్ సుధాకర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి, పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ భూక్యా శంకర్ నాయక్, పంచాయితీ కార్యదర్శి బి.నాగేంద్రబాబు, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ సర్పంచ్లు లకావత్ సునీతలు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ముండా సేవలను కొనియాడారు. ముండా ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ పంచాయితీగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ప్రజలు కలిసికట్టుగా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్యను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సంపూర్ణ స్వచ్ఛత, గ్రామాభివృద్ధి కొరకు సమిష్టిగా ప్రతిజ్ఞ నిర్వహించారు. రామాలయం సమీపంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామంలో రోడ్లు, ప్రతి ఇంటికి సోలార్ సిస్టం, నిరుపేదలు, దివ్యాంగులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, రైతులకు ఫ్రీ డ్రిప్ ఇరిగేషన్ పైపులు, మందుల పిచికారికి ఫ్రీ డ్రోన్లు మంజూరు, డ్వాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణములు, అంగన్వాడీ బిల్డింగ్లు నిర్మాణం, లైబ్రరీ ఏర్పాటు, శాశ్వత మంచినీటి వనరులు ఏర్పాటు, ఐటీడీఏ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగులు కల్పించడం తదితర సమస్యలను ఎమ్మెల్యే సమక్షంలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి ప్రతిపాదనలను గ్రామస్తులు పంపించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మీ, ఏటీడీఓ జహీరుద్దీన్, ఎంఈవో జి.వెంకట్, మిషన్ భగీరథ ఏఈఈలు ఎం.చిరంజీవి, బి.సతీష్, వర్క్ ఇన్స్పెక్టర్ కె.అంజిరాజు, ఏవో బి.తారాదేవి, డాక్టర్ ఎన్.చందన, ఎపిఎం కట్ట సురేంద్రబాబు, ట్రాన్స్ కో ఏఈ ఎన్.శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ బి.నందా, మాజీ సర్పంచులు శంకర్, మాన్‌సింగ్, బి.మంగీలాల్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు రాజా, సపావట్ కిషన్, గ్రామ పంచాయితీ సిబ్బంది వెంకటేష్, హాతిరాం, మిషన్‌భగీరథ లైన్‌మెన్ గోకినేపల్లి నాగరాజు, అంగన్వాడీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక దీపోత్సవం





**కామేపల్లి, నవంబర్ 15 (ప్రభాతవార్త):** కార్తీక పౌర్ణమి సందర్భంగా కామేపల్లి మండలంలోని వివిధ దేవాలయాల్లో దీపోత్సవంను అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో శుక్రవారం జరుపుకున్నారు. తెల్లవారుజాము నుండి స్థానిక బాలత్రిపుర సుందరి





ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయంలో వివిధ గ్రామాల నుండి భక్తులు చేరుకొని దీపాలు వెలిగించారు. అదే విధంగా సాయంత్రం రామకృష్టాపురం సువర్చల సహిత అభయాంజనేయస్వామి దేవాలయంలో వివిధ రూపాల్లో అలంకరించి సహస్ర ప్రమిదలు ఏర్పాటు చేసి దీపాలు వెలిగించారు. అదే విధంగా ఊట్కూరు రామలింగేశ్వరస్వామి దేవాలయం, పండితాపురం శివాలయంతో పాటు వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తి శ్రద్దలతో దీపాలు వెలిగించారు. ఒకవైపు భగవన్నామ స్మరణ చేస్తూ కార్యక్రమాలు నిర్వహించారు. ఓంకార నామాలతో ఆలయాలు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలోఅవధూతేంద్ర భక్తమండలి అధ్యక్షులు గొట్టిపర్తి శివాజీ, ప్రముఖ హనుమాన్ ఉపన్యాసకుడు కేసగాని వెంకటేశ్వర్లు, నాగుబండి హన్మంతరావు, బైరోజు శ్రీనివాసచారి, పెరుగు సైదులు, పేరసాని సందీప్, పొరుండ్ల నర్సింహరావు, నగేష్, మేకలనాగేశ్వరరావు, రఘు కుమార్, పూర్ణచారి, ఏపూరి రామారావు, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం... ప్రాణదానంతో సమానం



**కామేపల్లి, నవంబర్ 15 (ప్రభాతవార్త):** రక్తదానం... ప్రాణదానంతో సమానమని తిరుమలరావు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చల్లా తిరుమలరావు అన్నారు. చల్లా తిరుమల్‌రావు జన్మదినం సందర్భంగా కామేపల్లి మండలం ముచ్చర్లలో శుక్రవారం తలసేమియా బాధిత చిన్నారుల అవసరార్ధం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన 30మంది యువకులు రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి బ్లడ్ బ్యాంకుకు తరలించారు. అనంతరం జరిగిన సమావేశంలో తిరుమలరావు మాట్లాడుతూ... మానవసేవ... మాధవసేవ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత సహాయం ఇతరులకు అందించాలని కోరారు. తన జన్మదినంకు తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలను స్థానికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకులను శాలువాతో సత్కరించారు. ఈ శిబిరంలో వైద్యురాలు



సౌజన్య, ఏఎన్ఎంలు అరుణ, మీనా, మాజీ సర్పంచ్ చల్లా మోహన్‌రావు, చల్లా సాయికుమార్, సోమబోయిన శ్రీనివాస్, వేముల వెంకటనారాయణ, దేవండ్ల రామకృష్ణ, జి.సూర్యనారాయణ, పాయల వెంకటేశ్వర్లు, ఆమదాల ప్రసాద్, బండారి ఎల్లయ్య, దేవెండ్ల కొండ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్ల చెట్లను తొలగించాలి...



**కామేపల్లి, నవంబర్ 15 (ప్రభాతవార్త):** కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని ఒడ్డుగూడెం నుండి పండితాపురం సంత వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల చెట్లను తొలగించాలని అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి సతీష్ శుక్రవారం కోరారు. ఈ మార్గంలో వెలుతున్న వారికి ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాద భరితంగా అనేక మూలమలుపులు ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజు అనేక వాహనాలు ఈ మార్గం గుండా వెలుతుంటాయని సంత రోజైతే విపరీతమైన వాహనాలు వెలుతుంటాయని తక్షణమే ఆ మార్గాన్ని శుభ్రం చేయాలని, శుభ్రం చేయకపోతే ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడాల శ్రీను, దొంగల ప్రవీణ్, సూర శ్రీను, రవికుమార్, లోకేష్, నికేష్, సుజన, నాగేశ్వరరావు, రేణుకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందు తాగి వ్యక్తి మృతి

**టేకులపల్లి, (ప్రభాతవార్త):** పురుగుమందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో జరిగింది. టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం కెసిఆర్ కాలనీకి చెందిన ఈ గుగులోత్ చందు (35) గత రెండు సంవత్సరాల నుండి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి సామ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య అరుణ తోపాటు పిల్లలు కలరు.

